APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | శనివారం | 21 ఫిబ్రవరి 2026 | సంపుటి : 17 | సంచిక : 166 | పేజీలు : 12 | వెల : 5/-



యాదాద్రిలో వైభవంగా బ్రహ్మోత్సవాలు 2 లో..

రిపోర్టర్లు కావలెను

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రిక లో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

-ఎడిటర్

## విద్యాలయంలో విషాహారం

**25మంది బాలికలకు అస్వస్థత**

**ఆస్పత్రిలో చేరిక**

**మెదక్, నీలగిరివార్త :**
జిల్లాలోని రేగోడ్ మండల కేంద్రం లోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరిగింది. దాంతో పలువురు విద్యార్థినులు అస్వస్థతకు గురికావడంతో ప్రభుత్వ

మిగతా 2వ పేజీలో..






## కట్టుతప్పిన కాంగ్రెస్ కార్యకర్తలు

- ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ వద్ద అనూహ్య ఘటన
- చొక్కాలు విప్పి వీరంగం సృష్టించిన కాంగ్రెస్ శ్రేణులు
- దేశప్రతిష్టను దిగజార్చే చర్య అన్న బిజెపి

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :**
ఢిల్లీలోని భారత్ మండపం వేదికగా జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో శుక్రవారంనాడు అనూహ్య సంఘటన చోటుచేసుకుంది. పలువురు యువజన కాంగ్రెస్ కార్యకర్తలు చొక్కాలు విప్పి వీరంగం చేశారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఏఐ సమ్మిట్ జరుగుతున్న ఒక హాలులో ఈ ఘటన చోటుచేసుకుందని, కొందరు గుంపుగా వేదిక వద్దకు చేరి చొక్కాలు విప్పి గాలిలో ఊపుతూ నినాదాలు చేశారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. కాగా, ఈ ఘటనకు సంబంధించి పలువురిని నిర్బంధంలోకి తీసుకున్నామని, భారత్ మండపంలోకి ఈ గ్రూప్ ఎలా ప్రవేశించిందనే దానిపై దర్యాప్తు జరుపుతున్నామని పోలీసులు తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తలు పాస్‌తో లోపలకు ప్రవేశించారా, క్యూఆర్ కోడ్‌తో

మిగతా 2వ పేజీలో..



**కర్రెగుట్టలో పేలిన ఐఈడీ బాంబు**

- జవాన్‌కు తీవ్ర గాయాలు..
- హైదరాబాద్‌కు తరలింపు

2 లో..



**వారం రోజుల్లో జిల్లాస్థాయి అక్రిడేషన్ కమిటీలు**

- డిపిఆర్‌వోలను ఆదేశించిన స్పెషల్ కమిషనర్

2 లో..

**ఎం-ప్యానల్ లేకుండా అక్రిడేషన్ ఎలా?**

2 లో..

## బాండ్ పేపర్ల సంగతేంటి?




- ఎన్నికల ముందు రాసిచ్చిన బాండ్లు ఏమైనట్టు?
- కాంగ్రెస్ సర్కారుకు హరీశ్‌రావు సవాల్
- అధికారంలోకి వచ్చి 800రోజులైనా దిక్కులేని గ్యారంటీలు
- ప్రభుత్వ విధానాలపై తన్నీరు విమర్శనాస్త్రాలు



**సిద్దిపేట, నీలగిరివార్త :**
కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసేలా బడ్జెట్‌లో కేటాయింపులు చేపట్టాలని బీఆర్ఎస్ నాయకుడు,మాజీ మంత్రి హరీష్‌రావు డిమాండ్ చేశారు. వాస్తవాలకు దగ్గరగా బడ్జెట్‌ను తయారు చేయాలని సూచించారు. సిద్దిపేట పట్టణంలోని 37వ వార్డులో బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని సోనియా, రాహుల్ రాసిచ్చిన బాండ్ పేపర్లు ఏమాయ్యాయని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చి 800 రోజులైనా ఒక్క హామీకి దిక్కులేదని, గెలిచిన నెలకే వృద్ధులు, బీడీ, చేనేత,గీత కార్మికులకు రూ. 4000 పెన్షన్ అన్నారు. 27నెలలైనా రాలేదని మండిపడ్డారు. ఈ బడ్జెట్‌లో ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క నిధులు పెడతారా, లేదా? అంటూ ప్రశ్నించారు. నెలకు రూ. 2500 ఇస్తామని ఆశచూపి మహిళలఓట్లు దండుకున్నారు. ఒక్కరికైనా రూపాయి ఇవ్వలేదని ఆరోపించారు. వెంటనే బ్జడెట్‌లో మహిళ లకు నిధులు కేటా యించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ఇచ్చిన ఫీజు రీయింబర్స్‌మెంట్ కూడా ఎగ్గొట్టారని, రాజీవ్ యువ వికాసం అంతా బూటకమని మండిపడ్డారు. కాంగ్రెస్ తెచ్చిన ఎస్సీ, బీసీ, రైతు డిక్లరేషన్లన్నీ



మిగతా 2వ పేజీలో..

**దేవాదుల మోటర్లు ఎందుకు ఆగిపోయాయి?**

- పంటలు ఎండుతున్నా ఎందుకు పట్టించుకోరు
- రైతు భరోసాపై ఇంకా తాత్సారం ఎందుకు
- దేవాదుల పంప్‌హౌజ్ వద్ద మీడియాతో హరీష్ రావు

2 లో..






## ఏప్రిల్‌లో తెలంగాణలో సర్ ప్రక్రియ

- జిల్లాల అధికారులకు ఎస్ఈసీ సూచనలు

**హైదరాబాద్, నీలగిరివార్త :**
ఏప్రిల్‌లో ప్రారంభం కానున్న ప్రత్యేక ఓటర్ల సమగ్ర సవరణ ఎస్ఐఆర్‌కు సంబంధించి సన్నాహకాలను వేగవంతం చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల

మిగతా 2వ పేజీలో..

## సాంకేతిక విప్లవంలో ఇదో అంకం

- మానవ మేధస్సుకు సవాల్ విసిరేలా ఏఐ
- ఏఐలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలి
- హైదరాబాద్‌లో వార్‌రూమ్‌కు సిద్ధం
- ఏఐ రంగంలో అవకాశాలు అందిపుచ్చుకోవాలి
- ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026లో సిఎం రేవంత్ రెడ్డి



**న్యూఢిల్లీ, నీలగిరివార్త :**
గతంలో పారిశ్రామిక విప్లవం వచ్చింది. ఇప్పుడు సాఫ్ట్‌వేర్ విప్లవం నడుస్తోందని, అందులో భాగమే ఏఐ విప్లవమని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ రంగంలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలి. ఏఐ అభివృద్ధి కోసం ప్రత్యేకమైన వార్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు.. ఏఐ వార్ రూమ్ కోసం హైదరాబాద్ ఎంతో అనువైన ప్రదేశం. హైదరాబాద్‌లో ఏఐ వర్సిటీనిఇప్పటికే సకల వసతులతో ఏర్పాటు చేశామని అన్నారు. ఢిల్లీలో నిర్వహించిన ఏఐ సమ్మిట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం పాల్గొని ప్రసంగించారు.మానవ చరిత్రలో అగ్ని, చక్రం, వ్యవసాయం, విద్యుత్, ఇంటర్నెట్ వంటి ఆవిష్కరణలు ప్రపంచాన్ని ఎలా మార్చాయో ప్రస్తావించారు. ఏఐ కూడా అలాంటి విప్లవాత్మక సాంకేతికతేనని, ఇది కేవలం ఇంకొక టెక్నాలజీ కాదని, మానవ పరిణామ క్రమంలో అత్యంత శక్తివంతమైన మలుపని అభివర్ణించారు. మునుపటి యంత్రాల మాదిరిగా కాకుండా ఏఐ స్వయంగా నేర్చుకోగలదని, విశ్లేషించ గలదని, నిర్ణయాలు

మిగతా 2వ పేజీలో..

## సీఎం కప్ సెకండ్ ఎడిషన్ ప్రారంభం

- గచ్చిబౌలి స్టేడియంలో ప్రారంభించిన మంత్రి శ్రీహరి
- క్రీడాకారులను ప్రోత్సహించే లక్ష్యంతో సాగుతున్నామని వెల్లడి



**హైదరాబాద్, నీలగిరివార్త :**
సీఎం కప్ – 2025 సెకండ్ ఎడిషన్ అట్టహాసంగా ప్రారంభంఅయ్యింది. మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనారెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఎండి సోనీ బాలా దేవి, క్రీడా శాఖ అధికారులు ప్రారంభ కార్యక్రమానికి హాజరయ్యారు. తెలంగాణలోని 33 జిల్లాల నుంచి వివిధ స్కూల్స్, కాలేజీల నుంచి వచ్చిన విద్యార్థుల మార్చ్ తో మంత్రి వాకిటి శ్రీహరి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగాలేజర్ షో, శివమణి ప్రదర్శన ఆకట్టుకు న్నాయి. సీఎం కప్ 2025 సెకండ్ ఎడిషన్‌ను ప్రారంభిస్తున్నట్లు మంత్రి వాకిటి శ్రీహరి ప్రకటించారు. రాష్టాన్ని క్రీడల్లో అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పోర్ట్స్ పాలసీని తీసుకొచ్చారన్నారు. ఆటల్లో క్రమశిక్షణ ఉంటేనే విజయం సాధ్యం అన్నారు. అంతర్జాతీయ పోటీల్లో

మిగతా 2వ పేజీలో..

## భవిష్యత్‌లో అమరావతి క్వాంటమ్‌పై చర్చిస్తారు

- ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026లో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు
- పలు సంస్థలతో ఎంఓయూలు కుదుర్చుకున్న ఎపి ప్రభుత్వం




**న్యూఢిల్లీ, నీలగిరివార్త :**
అమరావతి క్వాంటం వ్యాలీ గురించి ప్రపంచమంతా మాట్లాడే రోజు సమీప భవిష్యత్‌లో వస్తుందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రపంచానికి క్వాంటం కంప్యూటింగ్‌కు సంబంధించిన పరికరాలను కూడా తయారు చేసేలా క్వాంటం ఎకోసిస్టమ్‌కు రూపకల్పన చేసినట్లు తెలిపారు.ఏపీలో స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడిటెక్ పార్క్‌లాంటి ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లు ఉన్నాయని వివరించారు. ఢిల్లీలోని భారత్ మండపంలో జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్–2026లో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ప్రపంచ క్వాంటమ్ – ఏఐ రంగాలకు చెందిన దిగ్గజ

మిగతా 2వ పేజీలో..

## కాంగ్రెస్ నేత జీవన్‌రెడ్డికి అస్వస్థత

**హుటాహుటిన హైదరాబాద్ నిమ్స్‌కు తరలింపు**



**హైదరాబాద్, నీలగిరివార్త :**
కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి జీవన్‌రెడ్డి అస్వస్థతకు గురయ్యారు. వాంతులు, విరేచనాలతో బాధపడుతుండగా కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్‌కు తరలించారు. కాగా, జీవన్‌రెడ్డి కాంగ్రెస్‌లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్, జీవన్‌రెడ్డి మధ్య వర్గపోరు కొనసాగుతోంది.ఒక దశలో పార్టీని కూడా వీడుతానని జీవన్ రెడ్డి అలకబూనడంతో అధిష్ఠానం బుజ్జగింపులతో వెనక్కి తగ్గారు. ఇటీవల నిర్వహించిన మున్సిపల్

మిగతా 2వ పేజీలో..

**జీవన్ రెడ్డి మర్యాదకు భంగం కలిగించకండి**

- కాంగ్రెస్ అధిష్టానానికి జగ్గారెడ్డి వినతి

2 లో..

## కోచింగ్ సెంటర్‌లో అగ్ని ప్రమాదం

**సకాలంలో ఫైర్ సిబ్బంది రాకతో తప్పిన ముప్పు**




**హైదరాబాద్, నీలగిరివార్త :**
అమీర్‌పేట మైత్రీవనం చౌరస్తాలోని ఆదిత్య ఎన్‌క్లేవ్ భవనంలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. కాంప్లెక్స్‌లోని ఓ కోచింగ్ సెంటర్‌లో మంటలు చెలరేగాయి. దీంతో పలువురు విద్యార్థులు అందులో చిక్కుకుపోయారు. అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. నిచ్చెన సాయంతో 60 మందిని కిందికి దించారు. నీలగిరి బ్లాక్‌లోని షాపులను మూసివేయించారు. కోచింగ్ సెంటర్‌లోని విద్యార్థులను పంపించారు. గ్రౌండ్‌ఫ్లోర్‌లోని ప్యానెల్ బోర్డులో షార్ట్‌సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగినట్లు తెలుస్తోంది. మూడు అంతస్తుల వరకు మంటలు వ్యాపించినట్లు పోలీసులు తెలిపారు. పై అంతస్తులోని కొన్ని ఐటీ సంస్థల్లో ఉన్న కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థులు మెట్ల మార్గం ద్వారా బయటకు వచ్చారు. మరికొందరిని

మిగతా 2వ పేజీలో..

**ఎల్బీనగర్ చట్నీస్‌లో పేలుడు**

- ముగ్గురు సిబ్బందికి గాయాలు

2 లో..

# ఎల్బీనగర్ చట్నీస్‌లో పేలుడు

## ముగ్గురు సిబ్బందికి గాయాలు

**హైదరాబాద్, నీలగిరివార్త :** ఎల్బీనగర్‌లోని ఆర్కేపురం చట్నీస్ హోటల్‌లో పేలుడు సంభవించింది. భారీ శబ్దానికి వినియోగదారులు పరుగులు తీశారు. ఈ ఘటనలో ముగ్గురు హోటల్ సిబ్బందికి తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇడ్లీ స్టీమర్‌లో పేలుడు సంభవించినట్లు తెలుస్తోంది. సమాచారం తెలుసుకున్న ఎల్బీనగర్ పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. అధిక వేడిమి కారణంగానే స్టీమర్ పేలిపోయినట్లు పోలీసులు ప్రాథమికంగా అంచనాకు వచ్చారు. పోలీసులు, హైడ్రా సిబ్బంది, బాంబు స్క్వాడ్ బృందాలు పేలుడు సంభవించిన కిచెన్‌ను పరిశీలించాయి. ఇడ్లీ స్టీమర్ వేడెక్కడంతోనే పేలుడు సంభవించిందా? ఇంకేమైనా కారణాలు ఉన్నాయా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# యాదాద్రిలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

**యాదగిరిగుట్ట, నీలగిరివార్త :** మహిమాన్విత యాదగిరిగుట్టపై పంచ నారసింహుడిగా కొలువైన దేవ దేవుడి మత్స్యావతార అలంకార వైభవం భక్త జనులను అలరించింది. స్వామి వారి ప్రధానాలయం లక్ష్మీనరసింహ స్వామి వారి తిరుకల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడోరోజు శుక్రవారం నిత్యపూజ కైంకర్యాల అనంతరం మూలమంత్ర, మూర్తి మంత్ర హోమాలను వైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామివారిని అభిషేకించి మత్స్యావతారుడిగా అలంకరించి ఆస్థానం చేశారు.

## జీవన్ రెడ్డి మర్యాదకు భంగం కలిగించకండి : జగ్గారెడ్డి

**హైదరాబాద్, నీలగిరివార్త :** కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ కష్ట కాలంలో పార్టీతో ఉన్న జీవన్ రెడ్డికి గౌరవం ఇచ్చేవిధంగా పార్టీ హైకమాండ్ చొరవ తీసుకోవాలని జగ్గారెడ్డి డిమాండ్ చేశారు.జగ్గారెడ్డి తాజాగా మాట్లాడుతూ..'కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా, నాయకుడిగా నా వ్యక్తిగత అభిప్రాయాన్ని రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌కు మీడియా ద్వారా తెలియజేస్తున్నా. జీవన్ రెడ్డికి గౌరవం వచ్చే విధంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారిని కోరుతున్నా అంటూ వ్యాఖ్యలు చేశారు.

# కర్రెగుట్టలో పేలిన ఐఈడీ బాంబు

**ములుగు, నీలగిరివార్త :** జిల్లాలోని వెంకటాపురం మండలం తెలంగాణ , చత్తీస్‌ఘడ్ సరిహద్దులోని పామునూరు సమీపంలోని కర్రెగుట్టల్లోని పామునూరు, జెల్లా గ్రామాల సమీ పంలో 39 బెటాలియన్ సీఆర్పీఎఫ్ బృందాలు శుక్రవారం సెర్చ్ అపరేషన్ నిర్వహించాయి. ప్రమాదవశాత్తు ఐఈడీ బాంబు పేలి నవజీత్ అనే జవాన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. శుక్రవారం ఉదయం నుంచి పోలీసు బృందాలు పామూనూరు నుంచి జెల్లా గ్రామానికి రోడ్డు వేసే క్రమంలో 11 ఐఈడీ బాంబులను గుర్తించి నిర్వీర్యం చేశారు. 12 వ బాంబును గుర్తించి నిర్వర్యం చేసే క్రమంలో పేలి ఈ ప్రమాదం జరిగింది. జవాన్ కాలుకు తీవ్ర గాయాలు కావడంతో అతడిని హుటాహుటినా వెంకటాపురం తరలించి హెలికాప్టర్‌లో మెరుగైన వైద్య కోసం హైదరాబాద్‌కు తరలించారు.

# ఏప్రిల్‌లో తెలంగాణలో సర్ ప్రక్రియ

మొదటిపేజీ తరువాయి..

అధికారి సి. సుదర్శన్ రెడ్డి శిక్షణ కార్యక్రమాలను ముమ్మరం చేశారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని సీఈవో కార్యాలయం నుంచి మెదక్, మల్కాజిగిరి, సంగారెడ్డి, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల సహాయ ఎన్నికల నమోదు అధికారులకు ఆన్‌లైన్ శిక్షణ నిర్వహించారు.మొత్తం 195 మంది ఏఈఆర్‌ఓలు ఈశిక్షణలో పాల్గొన్నారు. ఓటరు జాబితాల తయారీ,నవీకరణ, నిర్వహణ అంశాలపై అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాల్లో చేర్చడం, అనర్హుల పేర్లను తొలగించడం, వివరాల సవరణ వంటి అంశాలపై మార్గదర్శకాలు అందించారు.

# కోచింగ్ సెంటర్‌లో అగ్ని ప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

అగ్నిమాపక సిబ్బంది బాల్కనీ ద్వారా, మెట్ల ద్వారా సురక్షితంగా కిందకు చేర్చారు. ఎవరికి ఎటువంటి గాయాలు కాలేదు. కొందరు కిందకు దూకేందుకు ప్రయత్నించగా వారిని అగ్నిమాపక సిబ్బంది కాపాడింది.

# కాంగ్రెస్ నేత జీవన్‌రెడ్డికి అస్వస్థత

మొదటిపేజీ తరువాయి..

ఎన్నికల్లో సైతం తన వర్గం అభ్యర్థులను నిలబెట్టి గెలిపించుకున్నాడు. సీనియర్ అయిన తనను సరిగా గౌరవం ఇవ్వడం లేదని అసృంతృప్తికి లోనవుతున్నాడు.జీవన్‌రెడ్డి ఆరోగ్యస్థితిపై వివరాలు తెలియాల్సి ఉంది.

# భవిష్యత్‌లో అమరావతి క్వాంటమ్‌పై చర్చిస్తారు

మొదటిపేజీ తరువాయి..

సంస్థల ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐబీఎం సహా వివిధ ప్రముఖ సంస్థలతో సీఎం చంద్రబాబు సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుంది. డీప్ టెక్నాలజీ రంగంలో మరింత ముందుకెళ్లేలా తమ ప్రభుత్వం దృష్టి సారిస్తోందని చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఏపీలో స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడ్‌టెక్ పార్క్ లాంటి ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ రంగాల్లో పెద్దఎత్తున పెట్టుబడులను ఆకర్షించటంతో పాటు.. క్వాంటం ఎకో సిస్టంను తీర్చిదిద్దుతున్నామని వివరించారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం నిర్వహిస్తున్న కృత్రిమ మేథస్సు ద్వారా పోటీతత్వం అంశంపై జరుగుతున్న రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌కు సీఎం చంద్రబాబు హాజరై.. తన అభిప్రాయాలను పంచుకున్నారు. సమీప భవిష్యత్‌లో అమరావతి క్వాంటం వ్యాలీ గురించి ప్రపంచం అంతా మాట్లాడే రోజు వస్తుందని చెప్పుకొచ్చారు. గూగుల్ లాంటి సంస్థల రాకతో ఏపీలోని విశాఖపట్నం ఏఐ డేటా హబ్‌గా మారుతుందని తెలిపారు.


# సీఎం కప్ సెకండ్ ఎడిషన్ ప్రారంభం

మొదటిపేజీ తరువాయి..

క్రమశిక్షణ లేకపోవడం వల్లనే విజయాలు సాధించలేకపోతున్నాం అన్నారు.క్రీడల్లో స్వార్థం, నైపుణ్యం ఉంటేనే రాణిస్తాం. బాల్యంలో ఒక లక్ష్యం పెట్టుకుంటేనే మంచి భవిష్యత్ ఉంటుంది. ప్రతి క్రీడాకారుడు ఆటల మీద దృష్టి సారించాలి. ఆడాలనే కసి ఉంటేనే దేశం తరపున ఆడే అవకాశం వస్తుంది. ఆటలో లీనమై, అదే ప్రపంచం అనుకోని ముందుకు నడ వండి అప్పుడే జీవితం బాగుటుంది. గత ప్రభుత్వాలు ఆటలను పట్టించుకోలేదు.తెలంగాణ అంతటా క్రీడాస్ఫూర్తి నింపాలని ఆలోచనతో సీఎం రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారని వివరించారు. ఆటలను టైం పాస్‌గా కాకుండా విజయం సాధించే దిశగా అడుగులు వేయండి. దేశం, రాష్ట్రం తరుపున ఆడాలనే స్ఫూర్తి ఉండాలని సూచించారు. ఇకపోతే సీఎం కప్ -2026 సెకండ్ ఎడిషన్ కార్యక్రమం సందర్భంగా నేషనల్ మాస్టర్స్ అథ్లెట్స్ అసోసియేషన్ కు సంబంధించిన వివిధ విభాగాల్లో అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్రస్థాయి మెడల్స్ సాధించిన అథ్లెట్స్ ను క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అభినందించారు.

# ఎం-ప్యానల్ లేకుండా అక్రిడేషన్ ఎలా?

- మాటల గారడీతో జర్నలిస్టులను మోసం చేస్తున్నారా.?
- ఐ అండ్ పీఆర్ అధికారులకు ఏమాత్రం అవగాహన లేదుగా
- మంత్రి పొంగిలేటికి సూచనలు సలహాలు ఇవ్వడం లేదా.?
- జర్నలిస్టులను అయోమయానికి గురి చేస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్




రాష్ట్రంలో జర్నలిస్టుల అక్రిడేషన్ వ్యవహారం మళ్లీ వివాదాస్పదంగా మారుతోంది. మంత్రి పొంగులేటికి, ఐ అండ్ పిఆర్ కమిషనర్‌కు ఏమాత్రం అవగాహన లేకపోవడంతో రిపోర్టర్లు తల పట్టుకుంటున్నారు. చిన్న, మధ్య తరహా పత్రికలను ఎం-ప్యానల్ చేయకుండా "అందరికీ అక్రిడేషన్ కార్డులు" ఇస్తామని ప్రకటించడం ఎంతవరకు సాధ్యం.? ఇది పరిపాలనా స్పష్టతనా?లేక మాటల గారడీయా? అన్న ప్రశ్నలు ఉత్పతన్నమవుతున్నాయి. మంత్రికి కూడా అవగాహన లేకుండా మీడియా ముందు అందరికీ అక్రిడేషన్ కార్డులు ఇస్తామని చెప్పడం హాస్యాస్పదంగా మారింది.

### ఎం-ప్యానల్ లేకుండా అక్రిడేషన్ ఎలా ఇస్తారు?

సాధారణంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ముందుగా పత్రిక/మీడియా సంస్థ ఎం-ప్యానల్ అవ్వాలి. ఆ తర్వాతే ఆ సంస్థకు చెందిన ప్రతినిధులకు అక్రిడేషన్ ఇవ్వాలి. ఇది ప్రభుత్వ గుర్తింపు వ్యవస్థలో ప్రాథమిక ప్రక్రియ. అయితే చిన్న పత్రికలను ఎం-ప్యానల్ చేయకుండా నేరుగా అక్రిడేషన్ ఇస్తామని మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పడం నియమాలకు విరుద్ధమని పలువురు సీనియర్ జర్నలిస్టులు అభిప్రాయపడుతున్నారు. మంత్రికి సమాచారశాఖపై ఏమాత్రం అవగాహన లేదని, అలాగే అధికారులకు, అటు పాలకులకు అవగాహన లేక రిపోర్టర్లను అయోమయానికి గురి చేస్తున్నారు. ఒకసారి ఇవ్వమని, మరోసారి అందరికీ ఇస్తామని మరి ఏం ప్యానెల్మెంట్ చేయకుండా ఎలా అందరికీ ఇస్తారు మంత్రికే తెలియాలి ఇదే కాకుండా గత 12 సంవత్సరాల నుండి ఎం పానల్ చేయకుండా చిన్న పత్రికలను చిన్నచూపు చూశారు. ప్రస్తుతం రేవంత్ రెడ్డి సర్కార్ కూడా చిన్న పత్రికలకువ్యతిరేకంగా వ్యవహరిస్తోంది. దానితో వాటి నిర్వహణ అగమ్యగోచరంగా మారుతుంది. పాలకు లను పొగిడే పత్రికలకే రెడ్ కార్పెట్ పరుస్తున్నారు. దాదాపు ఆరు నెలల క్రితం కొన్ని పత్రికలకే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎం ప్యానెల్ చేయడం పలు అనుమానాలకు తావిస్తుంది. అర్హత ఉన్న అన్ని పత్రికలకు ఎం-ప్యానల్ చేయాలి కానీ కొన్ని పత్రికలకే చేయడం వెనుక ఎవరి లాభం ఉంది? మంత్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని దాదాపు 15 పేపర్ల వరకు ఎం-ప్యానెల్మెంట్ చేయడంలో ఆంతర్యమేమిటో?

### చిన్న పత్రికలపై చిన్నచూపు?

మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ తరహాలోనే ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన సాగిస్తున్నారనడంలో ఎలాంటి సందేహం లేకుండా పోయింది. చిన్న పత్రికలపై కక్ష కట్టిన కేసీఆర్ వాటిని ఎం- ప్యానల్ చేయలేదు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా అదే పద్ధతిని అవలంబించారు. రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న అనేక చిన్న పత్రికలు, డిజిటల్ మీడియా సంస్థలు, సంవత్సరాలుగా ఫీల్డ్‌లో పనిచేస్తున్నాయి. స్థానిక సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. కానీ ఎం-పానల్ విషయంలో మాత్రం నిర్లక్ష్యం ఎదుర్కొంటున్నాయి. పాలకుల దృష్టిలో పెద్ద మీడియాకు వేరు, చిన్న పత్రికలకు వేరు ప్రమాణాలా? అని జర్నలిస్టులు ప్రశ్నిస్తున్నారు.

### మంత్రి పొంగులేటి ప్రకటనపై సందేహాలు..

సమాచార శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి చేసిన ప్రకటనపై ఇప్పుడు కీలక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అందరికీ అక్రిడేషన్ అంటే ప్రమాణాలు ఏమిటి? ఎం-ప్యానల్ లేకుండా ఎలా జారీ చేస్తారు? ఎంపిక ప్రక్రియ ఏ విధంగా పారదర్శకం? మీ ప్రకటనతో నిజమైన రిపోర్టర్లకు న్యాయం జరుగుతుందా.? స్పష్టమైన మార్గదర్శకాలు లేకుండా చేసిన ప్రకటనలతో జర్నలిస్టుల్లో అయోమయం పెరుగుతోందని జర్నలిస్టు సంఘాలు అంటున్నాయి.

### మాటల హామీలు కాదు, విధానం చెప్పండి!

జర్నలిస్టు సంఘాలు ప్రభుత్వం ముందు కొన్ని కీలక డిమాండ్లు పెడుతున్నాయి. చిన్న పత్రికలకు వెంటనే ఎం-ప్యానల్ చేయాలి. అక్రిడేషన్ ప్రక్రియను పారదర్శకంగా ప్రకటించాలి. మీరు పెట్టిన అర్హతలతో ఒక్కరికి అయిన ఇండిపెండెంట్ అక్రిడేషన్ కార్డ్ వస్తుందా? అర్హత ప్రమాణాలను ఒక్కసారి సమీక్షించుకోండి. నిజమైన ఫీల్డ్ జర్నలిస్టులకు ప్రాధాన్యం ఇవ్వాలి. పాలకులరా మాటలతో కాదు స్పష్టమైన జీఓతో రండి" అని జర్నలిస్టు సంఘాల నేతలు ప్రభుత్వానికి సూచిస్తున్నారు.

### జర్నలిస్టుల నమ్మకం దెబ్బతింటుందా?

ఇప్పటికే అక్రిడేషన్ వ్యవస్థపై అనేక విమర్శలు ఉన్నాయి. ఈ పరిస్థితిలో స్పష్టత లేని ప్రకటనలు ఎంపానల్ చేయడంలో కావాలని ఆలస్యం చిన్న పత్రికల నిర్లక్ష్యం ఇవి కొనసాగితే ప్రభుత్వం మీద జర్నలిస్టుల నమ్మకం దెబ్బతింటుందని పరిశీలకులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వ ప్రకటన వెలువడడంతో కొన్ని పత్రిక సంస్థలు అక్రిడేషన్ కార్డులను 30వేల నుండి 50 వేల వరకు అమ్ముకుంటున్నాయి ఇది వ్యాపారంగా మార్చేశారు.

### ప్రభుత్వం తేల్చుకోవాల్సిన సమయం వచ్చింది..

అందరికీ అక్రిడేషన్ ఇస్తామని మంత్రి పొంగిలేటి చెప్పడం సులువు.కానీ నియమాలు, విధానం, పారదర్శకత లేకుండా ఆ ప్రకటనలు అమలు అవుతాయా.? చిన్న పత్రికలను పక్కన పెట్టి పెద్దలకు మాత్రమే ప్రాధాన్యం ఇస్తే, అది మీడియా ప్రజాస్వామ్యానికి మంచిది కాదని జర్నలిస్టు సంఘాలు హెచ్చరిస్తున్నాయి. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పుడు స్పష్టత ఇవ్వాలి మంత్రి పొంగులేటి ప్రకటన హామీనా.? లేక మాటల గారడీయా.?

**- సీనియర్ జర్నలిస్ట్ టి.రమేష్, కుత్బుల్లాపూర్**

# దేవాదుల మోటర్లు ఎందుకు ఆగిపోయాయి

## దేవాదుల పంప్‌హౌజ్ వద్ద మీడియాతో హరీష్ రావు



**వరంగల్, నీలగిరివార్త :** అన్నదాతల సమస్యలు పరిష్కరించడంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. దేవాదుల ప్రాజెక్టు ఆయకట్టు రైతులకు నీరు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందని ధ్వజమెత్తారు. రైతులపై పగబట్టారా..? అంటూ ఫైర్ అయ్యారు. కనీసం కాలువలు కూడా తవ్వలేకపోయారని మండిపడ్డారు.వరంగల్ జిల్లాలో హరీశ్‌రావు శుక్రవారం పర్యటించారు. దేవన్నపేట పంప్‌హౌస్ దగ్గర దేవాదుల మోటార్లని పరిశీలించాక మీడియాతో మాట్లాడారు. మోటార్లు ఎందుకు ఆగాయంటూ సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. గోదావరిలో నీరు వృథాగా పోతున్నా... దేవన్నపేటలో మూడు మోటార్లు పది రోజులుగా ఎందుకు పని చేయడం లేదని ప్రశ్నించారు. గతంలో మంత్రులు వచ్చి మోటార్లు ప్రారంభిస్తామని చెప్పి.. చివరకు ప్రారంభించకుండా వెళ్లారని దుయ్యబట్టారు. రైతులపై పగబట్టారా..?, కనీసం కాలువలు కూడా తవ్వలేకపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పుడు 60వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని చెప్పుకొచ్చారు. దేవాదుల ప్రాజెక్టులో అతి పొడవైన, లోతైన పంప్ హౌస్ దేవన్నపేట అని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలోనే దేవాదుల థర్డ్ ఫేస్ పూర్తి చేశామని హరీశ్‌రావు ప్రస్తావించారు. నాడు దేవాదులపై కాంగ్రెస్ చిన్నచూపు చూస్తే కేసీఆర్ అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టు పూర్తి చేశారని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో దేవాదుల ఆయకట్టును 3లక్షల 17వేల ఎకరాలకు పెంచామని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ నిర్లక్ష్యం వల్ల లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సర్కార్.. వరంగల్ జిల్లా రైతాంగం నోరుకొడుతోందని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో దేవాదులపై రూ.7,300 కోట్లు ఖర్చు చేశామని, 80శాతం ప్రాజెక్టు పూర్తి చేశామని చెప్పుకొచ్చారు. 2026 మార్చి కల్లా దేవాదుల పూర్తి చేస్తామని మంత్రులు చెప్పారని... ఇప్పటికీ పైసా పని కూడా చేయలేదని నిలదీశారు. పెద్ద పెద్ద డైలాగులు కొట్టిన మంత్రులు ఎక్కడికి పోయారని హరీశ్‌రావు నిలదీశారు.

# బాండ్ పేపర్ల సంగతేంటి?

మొదటిపేజీ తరువాయి..

ఉత్త మాటలే. అసెంబ్లీలో మాయ మాటలు మాని, వాస్తవ బడ్జెట్‌ను ప్రవేశపెట్టాలని కోరారు. ఈ నెల 26వ తేదీ నుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ప్రజలకిచ్చిన హామీలకు నిధులు కేటాయించాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను డిమాండ్ చేశారు. చదువుకునే పిల్లలకు టెన్త్ పాస్ అయితే రూ. 10వేలు, ఇంటర్ పాస్ అయితే రూ. 25 వేలు, డిగ్రీకి రూ. 50వేలు, పీజీ చదివితే లక్ష రూపాయలు ఇస్తామని చెప్పి, ఈరోజు వరకు ఒక్క విద్యార్థికి కూడా ఒక్క రూపాయి ఇచ్చిన పాపాన పోలేదని దుయ్యబట్టారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని, ఏటా రూ.20 వేలు కోట్ల బ్జడెట్ కేటాయిస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చాక బీసీలకు కాంగ్రెస్ పార్టీ మొండిచేయి చూపిందని విమర్శించారు . వరంగల్ సభలో రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ అని చెప్పి మాయమాటలు చెప్పారని, ఏటా రూ. 15వేలు రైతుబంధు, పంటల బీమా, అన్ని పంటలకు బోనస్ ఇస్తామని చెప్పి రైతులను నిలువునా దగా చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, యువత.. ఇలా అన్ని వర్గాలను మోసం చేసిందని పేర్కొన్నారు. గతంలో అవ్వాతాతలకు కేవలం రూ. 200 ఉన్న పెన్షన్‌ను కేసీఆర్ రూ. 2 వేలకు చేయగా కాంగ్రెస్ రూ. 4వేలు ఇస్తామని హామీ ఇప్పటి వరకు నెరవేర లేదని అన్నారు. ఈనెల 26న ప్రవేశపెట్టే బడ్జెట్‌లో బీడీ కార్మికులు, వృద్ధులు, వితంతువులు, ఎయిడ్స్ బాధితులు, గీత , చేనేత కార్మికులందరికీ తక్షణమే రూ. 4వేలు పెన్షన్ ఇచ్చేలా నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బ్జడెట్‌లో చెప్పిన మాటలకు కూడా విలువ లేకుండా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం ఈ బడ్జెట్‌నైనా వాస్తవాల ఆధారంగా, వాస్తవికతకు దగ్గరగా రూపొందించాలని, రూ. 4000 పెన్షన్, మహిళలకు నెలకు రూ. 2500 ఇచ్చే హామీలను అమలు చేసేలా బ్జడెట్‌లో నిధులు పొందుపరచాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు.



# విద్యాలయంలో విషాహారం

మొదటిపేజీ తరువాయి..

ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. గురువారం మధ్యాహ్నం గుడ్డు కూర తిన్నారు. అయితే అదే గుడ్డు కూరను రాత్రికి పులుసగా తయారుచేసి విద్యార్థులకు వడ్డించినట్లు తెలుస్తోంది. తద్వారా 25 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ప్రస్తుతం పది విద్యార్థులు తిరిగి కోలుకున్నట్లు డాక్టర్లు చెబుతున్నారు.

# సాంకేతిక విప్లవంలో ఇదో అంకం

మొదటిపేజీ తరువాయి..

తీసుకోగలదని పేర్కొన్నారు. రోబోటిక్స్‌తో కలిసినప్పుడు యంత్రాలు మానసిక మేథస్సుతోపాటు శారీరక సామర్థ్యాన్ని కూడా పొందుతున్నాయని వివరించారు. ప్రపంచ ఏఐ పోటీ ఇప్పటికే ప్రారంభమైందని.. కొన్ని దేశాలు, కంపెనీలు ముందంజలో ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఏఐ రంగంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయి.వాటిని భారత్ అందిపుచ్చు కోవాలి. ఏఐలో స్టార్టప్‌లను ప్రోత్సహించాలి. ప్రతి ఆరు నెలలకోసారి హైదరాబాద్ వంటి ప్రదేశంలో ఏఐ సదస్సులు జరగాలని రేవంత్ అన్నారు. ప్రపంచంలోని టెక్నాలజీ దిగ్గజాలన్నీ ఈ సదస్సుకు వచ్చాయని,ఆలోచనలే మన జీవితాలను మార్చివేస్తాయని చెప్పారు. మనిషి అత్యున్నత ఆవిష్కరణ అయిన ఏఐ ఫలితాలు మన కోసం చూస్తున్నాయి. మనిషి కంటే ఏఐకి ఎక్కువ తెలివితేటలు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం యావత్ ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో భారత్ ముందంజలో నిలవాలంటే కేంద్ర ప్రభుత్వంలో ప్రత్యేక ఏఐ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ఏఐ వినియోగం, నియంత్రణ, చట్టపరమైన మార్గదర్శకాలు,జాతీయ భద్రత వంటి అంశాలను సమగ్రంగా నిర్వహించేందుకు ప్రత్యేక వ్యవస్థ అవసరమని సీఎం స్పష్టం చేశారు. గత పారిశ్రామిక విప్లవాల సమయంలో జరిగిన అవకాశ నష్టాలను గుర్తుచేస్తూ, ఈసారి భారత్ అలాంటి తప్పిదం చేయకూడదని హెచ్చరించారు. సేవలు, సాఫ్ట్‌వేర్ రంగాల్లో విజయం సాధించిన భారత్, ప్రపంచ స్థాయి కోర్ టెక్నాలజీ ఉత్పత్తుల్లో కూడా నాయకత్వం వహించాలని పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ఏఐ పరిణామాలను నిశితంగా పర్యవేక్షించేందుకు కేంద్ర, రాష్ట్రాల సమన్వయంతో జాతీయ ఏఐ వార్ రూమ్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. కేంద్రం అనుమతిస్తే హైదరాబాద్‌లో అలాంటి వార్ రూమ్ నిర్వహించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రపంచ స్థాయి పరిశోధనలకు ఊతమిచ్చే ఏఐ యూనివర్సిటీని దేశంలో స్థాపించాలని సూచించారు. ఏఐ విస్తరణ నేపథ్యంలో ఉపాధిపై ఉద్భవిస్తున్న ఆందోళనలను ప్రస్తావిస్తూ కొన్ని రంగాల్లో ఉద్యోగ నష్టాలు సంభవించవచ్చని పేర్కొన్నారు. అయితే సరైన రీస్కిల్లింగ్, అప్-స్కిల్లింగ్ చర్యల ద్వారా ఏఐ వల్ల సృష్టించబడే కొత్త అవకాశాలు మరింత విస్తృతంగా ఉంటాయని అభిప్రాయపడ్డారు.



# కట్టుతప్పిన కాంగ్రెస్ కార్యకర్తలు

మొదటిపేజీ తరువాయి..

లోపలకు వచ్చారా అనేది ఆరా తీస్తున్నారు. ఏఐ సదస్సులో యువజన కాంగ్రెస్ కార్యకర్తల ఆందోళనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఈ ఘటనను బీజేపీ ఐటీ విభాగం చీఫ్ అమిత్ మాలవీయ ఖండించారు. కాంగ్రెస్ చర్య దేశానికి సిగ్గుచేటని, చేసిన పనికి కాంగ్రెస్ సిగ్గుపడాలని అన్నారు. 'ఇది నేషనల్ షేమ్. టెక్నాలజీలో నాయకత్వం, ఇన్నోవేషన్‌కు పెద్దపీట వేస్తూ ప్రతిష్టాత్మక గ్లోబల్ ఏఐ సమ్మిట్‌కు భారత్ అతిథ్యం ఇస్తుంటే కాంగ్రెస్ పార్టీ అప్రతిష్టపాలు చేయాలనుకుంటోంది' అని అమిత్ మాలవీయ తప్పుపట్టారు. గ్లోబల్ టెక్నాలజీ పవర్‌హౌస్‌గా నిలిచేందుకు భారత్ కృషి చేస్తుంటే ఇలాంటి దుశ్చర్యలు దేశప్రయోజనాలకు భంగకరమని అన్నారు. రాజకీయంగా విభేదించడం ప్రజాస్వామిక హక్కు అని, అయితే అంతర్జాతీయంగా దేశ ప్రతిష్టను దెబ్బతీయడం తగదని అన్నారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

నీలగిరి వార్త
మన కోసం మన వార్త
03
శనివారం
21.02.2026

# పీఎంశ్రీ స్కూళ్లలో అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- పీఎంశ్రీ కింద ఎంపిక అయిన విద్యాలయాల్లో అభివృద్ధి పనులపై సమీక్ష

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో పీఎంశ్రీ కింద ఎంపిక అయిన స్కూళ్లలో మొదలు పెట్టిన అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు పీఎంశ్రీ కింద ఎంపిక అయిన విద్యాలయాల్లో చేపట్టిన అభివృద్ధి పనులపై జిల్లా సమీకృత కార్యాలయంలో శుక్రవారం జిల్లా విద్యాధికారి, టీజీఈడబ్ల్యూఐడీసీ అధికారులతో ఇంచార్జి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. పీఎంశ్రీ కింద జిల్లాలో మొత్తం 16 విద్యాలయాలు ఎంపిక అయ్యాయని, వాటిలో అదనపు తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్ లు, సైన్స్ ల్యాబ్ లు, లైబ్రరీలు, వర్షం నీరు ఇంకుడు గుంతలు ఇతర నిర్మాణాలు ఉన్నాయని ఇంచార్జి కలెక్టర్ దృష్టికి అధికారులు తీసుకు వెళ్ళారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. పీఎంశ్రీ కింద ఎంపికైన విద్యాలయాల్లో ఒక ప్రణాళిక ప్రకారం అభివృద్ధి పనులు పూర్తి చేయాలని, విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఆయా స్కూళ్లలో పనులను జిల్లా విద్యాధికారి పరిశీలించాలని ఆదేశించారు. కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయాల్లో చేపట్టిన పనులను పూర్తి చేయాలని సూచించారు సమీక్షలో జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, టీజీఈడబ్ల్యూఐడీసీ డీఈ సత్యనారాయణ రావు, ఏఈలు నాగరాజు, అశోక్ కుమార్, అధికారులు తదితరులు ఉన్నారు.



# చిన్న పత్రికలకు ఎం-ప్యానల్ లేకుండా అక్రిడేషన్ ఎలా?

- మాటల గారడీతో జర్నలిస్టులను మోసం చేస్తున్నారా.?
- ఐ అండ్ పీఆర్ అధికారులకు ఏమాత్రం అవగాహన లేదుగా
- మంత్రి పొంగిలేటికి సూచనలు సలహాలు ఇవ్వడం లేదా.?
- తెలంగాణలో జర్నలిస్టులను అయోమయానికి గురి చేస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్

**హైదరాబాద్: నీలగిరి వార్త**

రాష్ట్రంలో జర్నలిస్టుల అక్రిడేషన్ వ్యవహారం మళ్లీ వివాదాస్పదంగా మారుతోంది. మంత్రి పొంగిలేటికి, ఐ అండ్ పి ఆర్ కమిషనర్ కు ఏమాత్రం అవగాహన లేకపోవడంతో రిపోర్టర్లు తలలు పట్టుకుంటున్నారు. చిన్న, మధ్య తరహా పత్రికలను ఎం-ప్యానల్ చేయకుండా "అందరికీ అక్రిడేషన్ కార్డులు" ఇస్తామని ప్రకటించడం ఎంతవరకు సాధ్యం.? ఇది పరిపాలనా స్పష్టతనా.? లేక మాటల గారడీయా.? అన్న ప్రశ్నలు జర్నలిస్టు వర్గాల్లో గట్టిగా వినిపిస్తున్నాయి. మంత్రికి కూడా అవగాహన లేకుండా మీడియా ముందు అందరికీ అక్రిడేషన్ కార్డులు ఇస్తామని చెప్పడం హాస్యస్పదంగా మారింది.

**ఎం-ప్యానల్ లేకుండా అక్రిడేషన్ ఎలా ఇస్తారు.?**

సాధారణంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారంముందుగా పత్రిక/మీడియా సంస్థ ఎం-ప్యానల్ అవ్వాలి ఆ తర్వాతే ఆ సంస్థకు చెందిన ప్రతినిధులకు అక్రిడేషన్ ఇవ్వాలి.ఇది ప్రభుత్వ గుర్తింపు వ్యవస్థలో ప్రాథమిక ప్రక్రియఅయితే చిన్న పత్రికలను ఎంపానల్ చేయకుండా నేరుగా అక్రిడేషన్ ఇస్తామని మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పడం నియమాలకు విరుద్ధమని పలువురు సీనియర్ జర్నలిస్టులు అభిప్రాయపడుతున్నారు. మంత్రికి సమాచార శాఖపై ఏమాత్రము అవగాహన లేదని ఇక అక్రిడేషన్ల విషయంలో ఇటు అధికారులకు అటు పాలకులకు అవగాహన లేకపోవడంతో రిపోర్టర్లను అయోమయానికి గురి చేస్తున్నారు ఒకసారి ఇవ్వమని ఒకసారి అందరికీ ఇస్తామని మరి ఏం ప్యానెల్మెంట్ చేయకుండా ఎలా అందరికీ ఇస్తారు మంత్రికే తెలియాలి ఇదే కాకుండా గత 12 సంవత్సరాల నుండి ఎం పానల్ చేయకుండా చిన్న పత్రికలను చిన్నచూపు చూశారు. ప్రస్తుతం రేవంత్ రెడ్డి సర్కార్ కూడా చిన్న పత్రికలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తోంది దానితో వాటి నిర్వహణ గమ్య గోచరంగా మారుతుంది పాలకులను పొగిడే పత్రికలకే రెడ్ కార్పెట్ పరుస్తున్నారు. దాదాపు ఆరు నెలల క్రితం కొన్ని పత్రికలకే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎం ప్యానెల్ చేయడం పలు అనుమానాలకు తావిస్తుంది. అర్హత ఉన్న అన్ని పత్రికలకు ఎం పానల్ చేయాలి కానీ కొన్ని పత్రికలకే చేయడం వెనుక ఎవరి లాభం ఉంది.? మంత్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని దాదాపు 15 పేపర్ల వరకు ఎం ప్యానెల్మెంట్ చేయడంలో అంతర్యమేమిటో.?

**చిన్న పత్రికలపై చిన్న చూపు.?**

మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ తరహా లోనే ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన సాగిస్తున్నారు అనడంలో ఎలాంటి సందేహం లేకుండా పోయింది. చిన్న పత్రికలపై కక్ష కట్టిన కేసీఆర్ వాటిని ఏం ప్యానల్ చేయలేదు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా అదే పద్ధతిని అవలంబించారు.రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న అనేక చిన్న పత్రికలు, డిజిటల్ మీడియా సంస్థలు,సంవత్సరాలుగా ఫీల్డ్‌లో పనిచేస్తున్నాయి,స్థానిక సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి.కానీ ఎంపానల్ విషయంలో మాత్రం నిర్లక్ష్యం ఎదుర్కొంటున్నాయి. పాలకుల దృష్టిలోపెద్ద మీడియాకు వేరు, చిన్న పత్రికలకు వేరు ప్రమాణాలా? అని జర్నలిస్టులు ప్రశ్నిస్తున్నారు.

**మంత్రి పొంగిలేటి ప్రకటనపై సందేహాలు..**

సమాచార శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి చేసిన ప్రకటనపై ఇప్పుడు కీలక ప్రశ్నలు తలెత్తుతున్నాయి.అందరికీ అక్రిడేషన్ అంటే ప్రమాణాలు ఏమిటి.?ఎం-ప్యానల్ లేకుండా ఎలా జారీ చేస్తారు.?ఎంపిక ప్రక్రియ ఏ విధంగా పారదర్శకమా.? మీ ప్రకటనతోనిజమైన రిపోర్టర్లకు న్యాయం జరుగుతుందా.?స్పష్టమైన మార్గదర్శకాలు లేకుండా చేసిన ప్రకటనలతో జర్నలిస్టుల్లో అయోమయం పెరుగుతోందని జర్నలిస్టు సంఘాలు అంటున్నాయి.




**మాటల హామీలు కాదు, విధానం చెప్పండి..**

జర్నలిస్టు సంఘాలు ప్రభుత్వం ముందు కొన్ని కీలక డిమాండ్లు పెడుతున్నాయి,చిన్న పత్రికలకు వెంటనే ఎం-ప్యానల్ చేయాలి.అక్రిడేషన్ ప్రక్రియను పారదర్శకంగా ప్రకటించాలి. మీరు పెట్టిన అర్హతలతో ఒక్కరికి అయిన ఇండిపెండెంట్ అక్రిడేషన్ కార్డ్ వస్తుందా.?అర్హత ప్రమాణాలను ఒక్కసారి సమీక్షించుకోండి.నిజమైన ఫీల్డ్ జర్నలిస్టులకు ప్రాధాన్యం ఇవ్వాలి. పాలకులరా
మాటలతో కాదు స్పష్టమైన జీఓతో రండి" అని జర్నలిస్టు సంఘాల నేతలు ప్రభుత్వానికి సూచిస్తున్నారు.

**జర్నలిస్టుల నమ్మకం దెబ్బతింటుందా.?**

ఇప్పటికే అక్రిడేషన్ వ్యవస్థపై అనేక విమర్శలు ఉన్నాయి. ఈ పరిస్థితిలో స్పష్టత లేని ప్రకటనలు ఎంపానల్ చేయడంలో కావాలని ఆలస్యం చిన్న పత్రికల నిర్లక్ష్యంఇవి కొనసాగితే ప్రభుత్వం మీద జర్నలిస్టుల నమ్మకం దెబ్బతింటుందని పరిశీలకులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వ ప్రకటన వెలువడడంతో కొన్ని పత్రిక సంస్థలు అక్రిడేషన్ కార్డులను 30వేల నుండి 50 వేల వరకు అమ్ముకుంటున్నాయి ఇది వ్యాపారంగా మార్చేశారు.

**ప్రభుత్వం తేల్చుకోవాల్సిన సమయం వచ్చింది..**

అందరికీ అక్రిడేషన్ ఇస్తామని మంత్రి పొంగిలేటి చెప్పడం సులువు. కానీ నియమాలు, విధానం, పారదర్శకత లేకుండా ఆ ప్రకటనలు అమలు అవుతాయా.?చిన్న పత్రికలను పక్కన పెట్టి పెద్దలకు మాత్రమే ప్రాధాన్యం ఇస్తే,అది మీడియా ప్రజాస్వామ్యానికి మంచిది కాదని జర్నలిస్టు సంఘాలు హెచ్చరిస్తున్నాయి. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పుడు స్పష్టత ఇవ్వాలి మంత్రి పొంగులేటి ప్రకటన

**హామీనా.? లేక మాటల గారడీయా.?..........**

**సీనియర్ జర్నలిస్ట్ టి. రమేష్ కుత్బుల్లాపూర్....**

# నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్

- రైకోడ్ మండల్ అధ్యక్షుడిగా దొండే ప్రకాష్ నియామకం.



**నీలగిరి వార్త నారాయణఖేడ్ ఫిబ్రవరి 20 :**

నారాయణ్ ఖేడ్ ప్రాంతీయ కార్యాలయం లో నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టీస్ కమిషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మహతాబ్ రాయ్,ఇండియా ఇన్చార్జి , బి సర్వేందర్, వారి ఆదేశానుసారంగా గురువారం రోజున నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టీస్ కమిషన్ డివిజన్ అధ్యక్షులు నర్సింలు ఏర్పాటు చేసిన సమావేశం లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర చైర్మన్ రహీమ్ సమావేశం నిర్వహించి నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ రైకోడ్ మండల్ అధ్యక్షుడిగా దొండే ప్రకాష్ కు నియమిస్తున్నట్లు నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టీస్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ అబ్దుల్ రహీం తెలిపారు,వారు మట్లాడుతూ దొండే ప్రకాష్ గతంలో పలు సంఘాలలో , పనిచేస్తూ ప్రజా సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందించి పరిష్కరించుటకు తన వంతు కృషి చేయడం జరిగిందని అందుకోసం సమాజ సేవకు మరింత కృషి చేసేందుకు, మానవ హక్కుల పరిరక్షణ, అవినీతి నిర్మూలన కొరకు మండలం లో పూర్తి స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసి మెంబర్ షిప్ పెంచడానికి రైకోడ్ మండల్ అధ్యక్షుడిగా దొండే ప్రకాష్ ను నియమించడం జరిగిందని ఆయన తెలిపారు.తనపై నమ్మకముతో ఎంపిక చేసిన నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర చైర్మన్ అబ్దుల్ రహీమ్, కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు దొండ ప్రకాష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ గౌస్ చిస్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి మైనో దిన్ ఖురేషి, డివిజన్ అధ్యక్షుడు ఎస్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# "ప్రాంశీ" ఫుడ్ కోర్ట్ ను ప్రారంభించిన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ), కుత్బుల్లాపూర్ :**

జిహెచ్ఎంసి నిజాంపేట్ సర్కిల్ పరిధి ప్రగతి నగర్ లోని త్రీ మంకీస్ సమీపంలో అడపా గణేష్, కొమ్ము పవన్ కుమార్ ల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రాంశీ ఫుడ్ కోర్ట్ ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... భోజన ప్రియులకు సరికొత్త రుచులను అందజేస్తూ "ప్రాంశీ ఫుడ్ కోర్ట్" దినదినాభివృద్ధి చెందాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్ రాఘవేంద్ర రావు, కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, నాయకులు చంద్రగిరి సతీష్, అజయ్, సాంబశివా రెడ్డి, దశరథ్, స్వామి, చంద్రయ్య, గుబ్బల లక్ష్మీనారాయణ, కోల శ్రీకాంత్, రమ్మీ గౌడ్, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# అనంతపల్లి సర్పంచ్ చిలుక బాబు సలంద్ర అనిల్ కి సన్మానం

- సన్మానం చేసిన అనంత పల్లి గ్రామ ప్రజలు
- బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా చిలుక బాబు - యాదవ చైతన్య వేదిక యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా సలేంద్ర అనిల్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం అనంతపల్లె గ్రామ సర్పంచ్ చిలుక బాబు మరియు సురేంద్ర అనిల్ కు చిలక బాబు కు రాష్ట్ర బిసి సంక్షేమ తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమతులు అయ్యారు మరియు సలేంద్ర అనిల్ కి యాదవ చైతన్య వేదిక యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనందుకు అనంత పల్లె గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులు సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు ఇంత చిన్న గ్రామం నుండి రాష్ట్రస్థాయి పదవులు సాధించినందుకు ఇరువురికి శుభాకాంక్షలు తెలుపుతూ మునుముందు మంచి స్థాయిలో ఉండాలని గ్రామ ప్రజలు తెలిపారు ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ జోగిని పెల్లి ప్రవీణ్ కళ్యాణ్ సతీష్ శ్రీనివాస్ మరియు గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులు ప్రజలు మధుసూదన్ రావు గంగయ్య రాజయ్య బాలయ్య శంకర్ రవి పరశు రాం మల్లేశం మల్లయ్య వర్ధన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





# షాద్ నగర్ అభివృద్ధికీ కంకణబద్ధుడనై పని చేస్తా

- ముస్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం
- పదవీ బాధ్యతలు చేపట్టిన చైర్మన్
- బాధ్యతల స్వీకారణ మహోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే, తదితర నేతలు
-నిరంతర విద్యుత్ దీప కాంతులు అందించేలా తొలి సంతకం చేసిన చైర్మన్

**నీలగిరి వార్తా ప్రతినిధి షాద్ నగర్**

షాద్ నగర్ పట్టణ సర్వతోముఖాభివృద్ధికి కంకణబద్ధుడనై పనిచేస్తానని నూతన మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం పట్టణ మున్సిపల్ కార్యాలయంలో ఆయన అత్యంత వైభవంగా పదవీ బాధ్యతలను స్వీకరించారు. మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన బస్వం గారికి స్థానిక ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేతో పాటు పలువురు ముఖ్య నాయకులు, కౌన్సిలర్లు ఘనంగా స్వాగతం పలికారు. ఈ పదవీ బాధ్యతల స్వీకరణ మహోత్సవానికి భారీ సంఖ్యలో తరలివచ్చిన నేతలు ఆయనకు పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

**విద్యుత్ దీపాలపై తొలి సంతకం**

బాధ్యతలు చేపట్టిన వెంటనే బస్వం తన మార్కును చాటుకున్నారు. పట్టణమంతా నిరంతరం విద్యుత్ కాంతులతో వెలిగిపోయేలా, వీధి దీపాల నిర్వహణకు సంబంధించిన ఫైలుపై ఆయన తొలి సంతకం చేశారు. ప్రజలకు కనీస అవసరాలను తీర్చడమే తన మొదటి



ప్రాధాన్యత అని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. అందరినీ సమన్వయం చేసుకుంటూ, ఎమ్మెల్యే సహకారంతో షాద్ నగర్‌ను ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుంటానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే, మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, పార్టీ ముఖ్య నాయకులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# హయత్ నగర్ లో ఘనంగా క్రీయో హెచ్ టు ఓ ప్రారంభోత్సవం

**హయత్ నగర్ నీలగిరి వార్త**

**(ఫిబ్రవరి 19 )**

హయత్ నగర్ పరిసర ప్రాంతాల ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీటిని అందరికీ అందుబాటు ధరల్లో అందించాలనే లక్ష్యంతో హయత్ నగర్ ఆర్టీసీ కాలనీ లో కెప్టెన్ కుక్ రెస్టారెంట్ ఎదురుగా క్రీయో హెచ్ టు ఓ మినరల్ వాటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఆ సంస్థ నిర్వాహకులు శ్రీరామోజు నవీన్ కుమార్, నూకల ఇంద్రసేనారెడ్డి, గుత్త వినయ్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము భువనగిరి యాదాద్రి జిల్లా పరిసర ప్రాంతాల్లో మంచినీటి సరఫరాను నిర్వహిస్తున్నామని అక్కడి ప్రజలు తమ సంస్థను ఎంతగానో ఆదరిస్తున్నారు. హయత్ నగర్ పరిసర ప్రాంతాల ప్రజలకు కూడా తమ సేవలను అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంతో ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మెగ్నీషియం పొటాషియం మినరల్ వాటర్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఫ్లోరిన్ వాటర్ తో ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతోందని అందుకు ప్రత్యామ్నాయంగా తాము ఈ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. హోటల్స్ రెస్టారెంట్స్ వివాహాది శుభకార్యాలు ఇతర ఫంక్షన్లకు ఆర్డర్లపై సరఫరా చేయడం జరుగుతుందన్నారు. అనాధాశ్రమాలకు, వృద్ధాశ్రమాలకు, ప్రభుత్వ పాఠశాలకు



తమ వంతు ఏదో ఒక రూపంలో సాయం అందిస్తామన్నారు. వారు ఏదైనా కార్యక్రమాన్ని నిర్వహిస్తే ఉచితంగా మినరల్ వాటర్ సరఫరా చేస్తామన్నారు. మరిన్ని వివరాల కోసం, మినరల్ వాటర్ ఆర్డర్స్ కోసం 9666049292, 9666049898 లో సంప్రదించాలన్నారు.

# హయత్ నగర్ లో ఘనంగా మద్రాస్ ఫిల్టర్ కాఫీ షాప్ ప్రారంభోత్సవం

**హయత్ నగర్ నలగిరి వార్త ,**

హయత్ నగర్: హయత్ నగర్ డివిజన్ తిరుమల కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన మద్రాస్ ఫిల్టర్ కాఫీ షాప్ ను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి కాఫీ షాప్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హయత్ నగర్ లో మద్రాస్ ఫిల్టర్ కాఫీ షాప్ ప్రారంభించినందుకు నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. నేటి ఉరుకుల పరుగుల జీవితంలో టీ అనేది ప్రతి ఒక్కరికీ ఒక గొప్ప ఉపశమనాన్ని ఇస్తుందని, ఇలాంటి నాణ్యమైన టీ, కాఫీ సెంటర్లు అందుబాటులోకి రావడం సంతోషకరమని పేర్కొన్నారు. కస్టమర్లకు మెరుగైన సేవలు అందించి వారి మన్ననలు పొందాలని నిర్వాహకులకు సూచించారు. వారు వ్యాపార రంగంలో మరింత ఎదిగి మరిన్ని బ్రాంచీలు ప్రారంభించాలని ఆకాంక్షించారు. నిర్వాహకులు ముఖ్య అతిధులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. నిర్వాహకులు కౌశిక్, శివ ప్రసాద్, సాయికుమార్ మాట్లాడుతూ..ఇక్కడ టీ, కాఫీ, మిల్క్ షేక్స్ లలో సుమారు 20 రకాల వెరైటీలు అందుబాటులో ఉన్నాయన్నారు. మరియు ఫుడ్ ఐటమ్స్ లో శాండ్విచ్ లు, మోమోస్, మ్యాగీ, షవర్మ, సమోసాలు వంటి వెరైటీలు లభిస్తాయని



తెలిపారు వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా, నాణ్యతలో ఎక్కడా రాజీ పడకుండా తక్కువ ధరకే ఉత్తమమైన టీ, కాఫీని అందించడమే మా ధ్యేయం అని తెలిపారు. పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్ రెడ్డి, నాయికోటి పవన్ కుమార్, జె.జె.రెడ్డి, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులపై సీఎం సలహాదారులు మర్యదపూర్వకంగా కలిసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ), కుత్బుల్లాపూర్ :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులు మరియు మౌలిక సదుపాయాల సమస్యల పరిష్కారం కొరకు ముఖ్యమంత్రి సలహాదారు (ప్రజా వ్యవహారాలు) వేం నరేందర్ రెడ్డిని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న రోడ్లు, డ్రైనేజీ, పార్కుల అభివృద్ధి, తాగునీటి సరఫరా తదితర మౌలిక సమస్యలను ,ప్రజల ఇబ్బందులను సవివరంగా వివరించగా వేం నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించి సంబంధిత పై అధికారులతో చర్చించి సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు టి. లక్ష్మీ రెడ్డి, రషీద్, సిద్దనోల్ల సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## “పర్వతాధిరోహకుడి“కి ఎమ్మెల్యే గారి అభినందలు, శుభాశీస్సులు

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ), కుత్బుల్లాపూర్ :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బౌరంపెట్ కు చెందిన యువకుడు, పర్వతాధిరోహకుడి పల్పునూరి తులసీ రెడ్డి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాద పూర్వకంగా కలిసి ఈ సంవత్సరం ఏప్రిల్ లో చేపట్టనున్న ఎవరెస్ట్ శిఖర అధిరోహణ వివరాలు తెలియజేయగా ఎమ్మెల్యే గారు పల్పునూరి తులసీరెడ్డిని అభినందించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... అత్యున్నత శిక్షణ పొందుతూ పర్వతాధిరోహణలో ఎన్నో విజయాలు సాధించిన తులసి రెడ్డి రానున్న రోజుల్లో మరిన్ని విజయాలు సాధించి కుత్బుల్లాపూర్ కు మరింత పేరు తేవాలన్నారు. పర్వతాధిరోహణలో మంచి పేరు గడుస్తున్న తులసి రెడ్డికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## నిజాంపేట్ హిందూ వైకుంఠదామానికి 3.20 ఎకరాలు కేటాయించాలి

- ఆకుల సతీష్ టీం

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ), కుత్బుల్లాపూర్ :**



నిజాంపేట్ సర్కిల్ పరిధిలో హిందూ వైకుంఠధామంనికి గతంలో అధికారులు ఇచ్చిన జీవో ప్రకారం 3.20 ఎకరాలు సర్వే నెంబర్ 186 మరియు 346 నుండి సర్వే చేసి కేటాయించడమే కాకుండా, ఫెన్సింగ్ వేసి రక్షించడమే కాకుండా మౌలిక వసతులు కల్పన కోసం నిధులు మంజూరు చేసే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలని మరియు దుండిగల్ గ్రామంలో సర్వే నెంబర్ 322/2,223/2,324/2,359/2,360/2,361/2,362/2 48 ఎకరాల ప్రభుత్వ సీలింగ్ భూమి నిర్మాణం కలుపుకొని ఫెన్సింగ్ వేయడమే కాకుండా నేలను చేతను చేసి నిర్మాణ పనులు చేయడంపై తక్షణమే చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని కాపాడాలని మేడ్చల్ జిల్లా ఎడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి కి ఫిర్యాదు చేయడం జరిగింది.

## హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బీ మౌలాలి సర్కిల్ డీజీఎంగా విద్యాసాగర్ నియామకం

**మల్కాజిగిరి నీలగిరి వార్త**

నూతన డీజీఎం గా విద్యాసాగర్ బాధ్యతలు స్వీకరణ హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు హెచ్ఎండబ్ల్యూఎస్ మరియు ఎస్ డబ్ల్యూ మౌలాలి సర్కిల్ నూతన డిప్యూటీ జనరల్ మేనేజర్ డీజీఎం గా విద్యాసాగర్ గురువారం వాజపేయి నగర్‌లో బాధ్యతలు చేపట్టారు.అనంతరం డిఫెన్స్ కాలనీలోని హెచ్ఎం డబ్ల్యూ మేనేజర్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి హెచ్ఎండబ్ల్యూ మేనేజర్ నవీన్ తో పాటు తోటి కార్మికులు నూతన డీజీఎం విద్యాసాగర్‌ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ మౌలాలి సర్కిల్ పరిధిలో ప్రజలకు మెరుగైన తాగునీటి సరఫరా అందించడమే లక్ష్యంగా పనిచేస్తామని, అధికారులు–సిబ్బంది సమన్వయంతో సమస్యలను త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు.



## షాద్‌నగర్‌లో పతంజలి నిత్య యోగా తరగతులు

**నీలగిరి వార్తా ప్రతినిధి షాద్ నగర్**

షాద్‌నగర్ +ఎ= రోడ్డులోని రామలింగేశ్వర సహకార సంఘం భవనంలో పతంజలి నిత్య యోగా తరగతులు విజయవంతంగా నిర్వహించబడుతున్నాయి. ప్రతి రోజు ఉదయం 5.00 గంటల నుంచి 6.30 గంటల వరకు సోమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ తరగతులు కొనసాగుతున్నాయి. ఇప్పటికే పట్టణంలోని అనేక మంది యోగా సాధనలో పాల్గొని ఆరోగ్య ప్రయోజనాలను పొందుతున్నారు. యోగాభ్యాసం వల్ల శారీరక దృఢత్వం పెరగడంతో పాటు మానసిక ప్రశాంతత, రక్తపోటు నియంత్రణ, షుగర్ నియంత్రణ, శ్వాస సంబంధిత సమస్యల తగ్గింపు వంటి అనేక లాభాలు కలుగుతాయి. నియమితంగా యోగా చేయడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనశైలి అలవాటు అవుతుంది. కాబట్టి షాద్‌నగర్ పట్టణంలోని ప్రతి ఒక్కరూ ఈ పతంజలి నిత్య యోగా తరగతులకు హాజరై ఆరోగ్యంగా, ఉల్లాసంగా జీవించాలని నిర్వాహకులు కోరుతున్నారు.




## అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్రూం ఇళ్లు

- కాంగ్రెస్ ప్రభుత్వంలో సహాకారం కాబోతుంది
- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**తాండూరు, పిభ్రవరి 20 నీలగిరి వార్త:**

అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్రూం ఇళ్లు కేటాయిస్తామని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. శుక్రవారం తాండూర్ పట్టణ శివారులో నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్స్ ను జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ తో కలిసి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటికే నియోజకవర్గంకు 3500 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని,కొన్ని గ్రామాలలో గృహప్రవేశం కూడ చేయడం జరిగిందన్నారు. పూర్తిగా మౌళిక సదుపాయలు కల్పించిన వెంటనే ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో అర్హుల జాబితా సిద్ధం చేయడం జరుగుతుందన్నారు. నిరుపేదలై ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి ఖాళీ స్థలం లేని అర్హులైన వారికీ నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్స్ ను కేటాయించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సొంతింటి కళ సహాకారం కాబోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుధీర్, మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ల నీరజ బాల్ రెడ్డి , వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్ , కౌన్సిలర్లు మరియు ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



డబుల్ బెడ్ రూం ఇళ్లను పరిశీలన చేస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్



కలెక్టర్ తో ఎమ్మెల్యే చర్చిస్తున్న దృశ్యం

## మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్షాది ని ఘనంగా సన్మానించిన వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం కమిటీ సభ్యులు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట మున్సిపాలిటీ చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్షాధిని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేట మున్సిపల్ చైర్మన్ గా ఆర్యవైశ్య మహిళకు అవకాశం రావడం చాలా సంతోషకరమని అన్నారు. వాసవి మాత ఆశీస్సులు ఎల్లవేళలా వుండాలని చెప్పారు. వాసవి క్లబ్ ల ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలకు చైర్మన్ తనవంతు సహాయ సహకారం అందించాలని అన్నారు. శుక్రవారం నాడు మున్సిపల్ చైర్మన్ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో పూజ నిర్వహించారు. అనంతరం వాసవి క్లబ్, వాసవి కపుల్స్ క్లబ్, వాసవి సీనియర్ సిటిజన్స్ క్లబ్ ల ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్ ని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ చైర్మన్ సింగిరికొండ రవీందర్, కార్యదర్శి ఈగ వెంకటేశ్వర్లు, కోశాధికారి పోలా రాధాకృష్ణ, రాచకొండ శ్రీనివాస్, కలకోట లక్ష్మయ్య, బజ్జూరి శ్రీనివాస్ , జూలకంటి నాగరాజు, మంచాల శ్రీనివాస్ గుప్త, మిట్టపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ సంతోషి మాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

శ్రీ సంతోషి మాత అమ్మవారి ఆశీస్సులతో సూర్యాపేట ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్యాధి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో ఇటీవల సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ గా ప్రమాణ స్వీకార చేసిన సందర్భంగా దేవాలయ కమిటీ ఆహ్వానం మేరకు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరి కుంట్ల వేణుగోపాల్ తో కలిసి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయంలో ఏర్పాటు చేసిన మహా హారతి, అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుంది అన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాల్లో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల మన్ననలు పొందుతుందన్నారు. శ్రీ సంతోషిమాత దేవాలయ అభివృద్ధి కొరకు మా వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ ఘనంగా సన్మానించింది. అంతకుముందు వేద పండితులు ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ గౌరవాధ్యక్షులు నూక వెంకటేశం గుప్త అధ్యక్షులు బ్రాహ్మణపల్లి మురళీధర్ ప్రధాన కార్యదర్శి పబ్బా ప్రకాశరావు కోశాధికారి కొత్త మల్లికార్జున్ ఉపాధ్యక్షులు సోమ శ్రీశైలం, తాళ్లపల్లి రామయ్య కమిటీ సభ్యులు దేవరశెట్టి సోమయ్య, గోపారపు రాజు, బ్రాహ్మణపల్లి



బాలచంద్రుడు, బజ్జూరి శ్రీనివాస్, దేవరశెట్టి శ్రీకాంత్, కక్కిరేణి పద్మ, తెడ్ల పల్లవి, శివ ప్రసాద్, రాచకొండ శ్రీనివాస్, జూలకంటి నాగరాజు, గుండా వెంకన్న దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

**మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రత్యేక పూజలు**

శ్రీ సంతోషిమాత దేవాలయ కమిటీ ఆహ్వానం మేరకు మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా,48 వ వార్డ్ కౌన్సిలర్ వెలుగు వెంకన్న సంతోషి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## దేవరకొండలో శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ జన్మదిన వేడుకలు

**దేవరకొండ నీలగిరి వార్త**

శ్రీశ్రీశ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ 287 జన్మదిన వేడుకలు దేవరకొండ పట్టణంలోని బంజారా భవన్ సమీపంలో గల సేవాలాల్ మహారాజ్ దేవాలయంలో దేవరకొండ నియోజకవర్గం బంజారా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోగు బండార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పూజలు నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ బాలు నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గిరిజన సమాజానికి ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ అని తెలిపారు ఈ కార్యక్రమంలో అఖిలభారత బంజారా సంఘం దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, ప్రధాన కార్యదర్శి కోర్ర శంకర్, బోడియా నాయక్ , కోర్ర పాండు, ఆర్ . పాండు నాయక్, రేఖ్యా నాయక్, పాపా నాయక్, కొండ నాయక్, ఇస్లావత్ శక్రు నాయక్ , లక్పతి నాయక్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కోర్ర రామ్ సింగ్ నాయక్ నారాయణ నాయక్ ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ రాము చౌహన్, ధరమ్ సింగ్ గోపాల్ సింగ్ చందర్ సింగ్ బిక్కు నాయక్ కౌన్సిలర్లు రూప్ల అజయ్,సుకన్య సేవ్య నాయక్, హనుమంతు సాయి గౌడ్, సర్పంచులు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



# దేవరకొండలో ప్రభుత్వం అధికారికంగా శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ జన్మదిన వేడుకలు

**దేవరకొండ నీలగిరి వార్త**

శ్రీశ్రీశ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ 287 జన్మదిన వేడుకలు దేవరకొండ పట్టణంలోని బంజారా భవన్ లో ప్రభుత్వం అధికారికంగా నిర్వహించింది .గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలలో శత్రు నాయక్ హాజరై మాట్లాడుతూ గిరిజనులకు దశ దిశ చూపిన గొప్ప మహనీయుడు సంత్ సేవాలాల్ అన్నారు .ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం. ఈ కార్యక్రమానికి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ బాలు నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గిరిజన సమాజానికి ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ అని తెలిపారు. దేవరకొండ డిండి పీఏ పెల్లి చందంపేట నేరేడుగొమ్ము గుడిపల్లి చింతపల్లి మల్లెపెల్లి మండలాల తాసిల్దార్ లో ఎంపీడీవోలు గిరిజన సంక్షేమ శాఖ అధికారులతోపాటు ఈ కార్యక్రమంలో అఖిలభారత బంజారా సంఘం దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, ప్రధాన కార్యదర్శి కోర్ర శంకర్, బోడియా నాయక్ , కోర్ర పాండు, ఆర్ . పాండు నాయక్, రేఖ్యా నాయక్, పాపా నాయక్, కొండ నాయక్, ఇస్లావత్ శక్రు నాయక్ , లక్పతి



నాయక్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కోర్ర రామ్ సింగ్ నాయక్ నారాయణ నాయక్ ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ రాము చౌహన్, ధరమ్ సింగ్ గోపాల్ సింగ్ చందర్ సింగ్ బిక్కు నాయక్ కౌన్సిలర్లు రూప్ల అజయ్,సుకన్య సేవ్య నాయక్, హనుమంతు సాయి గౌడ్, సర్పంచులు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## ఏడవ వార్డు కౌన్సిలర్ సాయి చంద్ర గౌడ్ సన్మానించిన హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ రాజకీయ చరిత్రలో కొత్త అధ్యాయాన్ని సృష్టించిన యువ నాయకుడు ఏడో వార్డు కౌన్సిలర్ హనుమంతు సాయి చంద్ర గౌడ్ ను హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం ఆయన నివాసంలో శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ తమ అసోసియేషన్ కు నిరంతరం సేవలు అందించారని నేడు ప్రజాక్షేత్రంలో ప్రజల కోసం ప్రజల చేత ఎన్నుకోబడి దేవరకొండ పట్టణంలోని అత్యధిక మెజార్టీని సాధించిన మిత్రుడు మరిన్ని పదవులు అధిరోహించాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు.



# సేవాలాల్ జయంతిని అధికారికంగా వెంటనే నిర్వహించాలి

**నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్..**

సేవాలాల్ జయంతి ని ఫిబ్రవరి 28 కల్లా నిర్వహించేలా నిర్ణయం తీసుకోవాలని తమ అభ్యర్థనను తెలియజేసిన వివిధ గిరి జన, లంబాడి కుల సంఘాల నాయ కులు ఆర్ డి ఓ హుజూర్ నగర్ కి గిరిజన బంజారా లంబాడి వివిధ కుల సంఘాల నాయకులు కలిసి అధికారికంగా సేవా లాల్ జయంతి వేడుకలను వెంటనే నిర్వహి ంచాలని గిరిజన సంఘాల నాయకులు అభ్యరించారు.ఈ సందర్భంగా గిరిజన హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, న్యాయవాది నగేష్ రాథోడ్. మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సేవాలాల్ జయంతిని ఫిబ్రవరి నెలలో అధికారి కంగా నిర్వహిస్తారని ఈ సంవత్సరం ఫిబ్రవరి 15 వరకు ఎలక్షన్ కోడ్ ఉన్నం దున అధికారులు సేవాలాల్ జయంతిని నిర్వహించలేకపోయారని, సేవాలాల్ జయంతిని ఇప్పుడు వెంటనే నిర్వహిం చేలా వివిధ మండలాల ఎం ఆర్ ఓ ల ద్వారా వివిధ కులసంఘాల నాయకులను ఆహ్వానించి తేది ని వెంటనే ప్రకటించాలని ప్రభుత్వం ప్రతి సంవత్సరం సేవాలాల్ జయంతి నిర్వహించుటకు హుజూర్ నగర్ నియోజకవర్గంనకు 4 లక్షల రూపాయలను కేటాయిస్తుంది ఆ విధంగానే నిధులు కేటాయించి ఈ సంవత్సరం సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించాలని . వెంటనే పరమ పవిత్రం గా పూజించే గిరిజన ప్రజల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ జయంతిని నిర్వహించుటకు తేదిని ప్రకటించాలని అభ్యర్థించగా వారు ఈ విషయాన్నీ గౌరవ జిల్లా కలెక్టర్, మరియు స్థానిక మంత్రి దృష్టికి తీసుకెళ్లి తదుపరి సేవాలాల్ జయంతి నిర్వహించుటకు తేదిని ప్రకటిస్తానని హామీని ఇవ్వడం



జరిగింది.ఈ కార్యక్రమం లో గిరిజన హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు న్యాయవాది నగేష్ రాథోడ్, ఎల్ హెచ్ పి ఎస్ జాతీయ అధికార ప్రతినిధి బానోతు వెంకట్రాం నాయక్, గిరిజన హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు సేవాలాల్ ఉత్సవ కమిటీ మాజీ కన్వీనర్ బానోతు వెంకటేశ్వర్లు నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు మాలవుతూ నాగు నాయక్, గిరిజన హక్కుల పోరాట సమితి పట్టణ అధ్యక్షులు నారాయణ నాయక్, గిరిజన హక్కుల పోరాట సమితి చింతలపాలెం మండల నాయకులు భూక్యా ఉపేందర్ నాయక్, బుక్య నాగు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గోగువాని గూడెం లో బిఎల్ఆర్ ఆధ్వర్యంలో ఈశ్వర బంధం కార్యక్రమం

- మరోసారి దా తృత్వం చాటుకున్న శాసనసభ్యులు బిఎల్ఆర్

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ ఫిబ్రవరి 20**

నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండల్ గోగువానిగూడెం గ్రామానికి చెందిన నర్సింగ్ సాలమ్మ మృతి చెందగా. శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మరోసారి దాతృత్వం చాటుకొని సుమారు 150 మందికి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈశ్వర బంధం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు ఊట్ల వెంకటేశ్వరరావు, పంచాయతీ వార్డు మెంబర్లు భోగి వెంకటయ్య, పగిడి సురేష్, ఏ కొండల్, బొడ్డు సోమలింగం, జంగా వెంకన్న,దైద మురళిమోహన్, దొంగరి నాగరాజు, కొత్తోజు శ్రీనివాస చారి, దైద సుదర్శన్, దైద బాబు, దైదమహేష్, తదితరులు పాల్గొన్నారు.



# కొండ లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే బాలు నాయక్






**దేవరకొండ నీలగిరి వార్త**

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషిచేసి తెలంగాణ సాధన కోసం తన మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా వదిలిన గొప్ప మహనీయుడు ఆచార్యకొండ లక్ష్మణ్ బాపూజీ అని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ చిలువేరు కాశీనాథ్, డిసిసి అధ్యక్షుడు పున్న కైలాస్ నేత,అన్నారు. చింతపల్లి మండలం వీటి నగర్ గోడకొండ్ల మాల్ లో శుక్రవారం పద్మశాలి సంఘం ఏర్పాటుచేసిన ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విగ్రహ కమిటీ ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర పోరాటంలో నిజాం నవాబులకు వ్యతిరేకంగా తెలంగాణ తొలి మలి ఉద్యమానికి ఊపిరి పోసి అనేక సహకార సంఘాలకు రూపకల్పన చేసిన గొప్ప మహనీయుడు తెలంగాణ బాపూ ఆచార్య కొండ లక్ష్మణ్ అని తెలిపారు. ఆయన ఆశయ సాధన కోసం పద్మశాలి సమాజం పనిచేయాలని స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు కమర్తపు మురళి, దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు పొట్ట బత్తుల సత్యనారాయణ, పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు శిరందాసు కృష్ణయ్య, పగిడిమర్రి రఘురాములు, సిరిపోతూ శ్రీరాములు,గోడుకొండ్ల సర్పంచ్ కాశమోని వెంకటయ్య, ఉప సర్పంచ్ ఎండి. ఖలీల్ , మాజీ ఎంపీపీ పవన్ , మాజీ సర్పంచ్ కొండూరు శ్రీనివాస్, గోవర్ధన్, విగ్ర కమిటీ పద్మశాలి సంఘం నాయకులు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు రావిరాల శ్రీనివాసులు, విగ్రహ కమిటీ అధ్యక్షుడు చిట్టిపోలు వెంకటేశ్వర్లు, కర్నాటి గణేష్, గడ్డం ఆంజనేయులు, మారేపల్లి ముత్యాలు ,పున్న సత్యనారాయణ ,గుర్రం రాజు, దువ్వ శ్రీనివాస్ ,గంజి శ్రీనివాస్, జెల్లజగదీశ్వర్ ,రావిరాల మురళి ,వనం గోపి, మునుగపాటి సత్యనారాయణ, అంకం శ్రీను, పద్మశాలి సంఘం నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# అందుబాటులోకి నాణ్యమైన వైద్యం





- వైద్య సేవలు పేదలకు అందాలి
- చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ
- శ్రీ లేఖ హాస్పిటల్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్......

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 20**

మునగాల:కోదాడ పరిసర ప్రాంత ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను అందించే లక్ష్యంతో ఏర్పాటుచేసిన శ్రీ లేఖ హాస్పిటల్‌ను శుక్రవారం కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ వెంకట రత్నం బాబు,ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ, పేద,మధ్య తరగతి ప్రజలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు మాట్లాడుతూ, వైద్యో నారాయణో హరి అనే సూక్తిని స్మరిస్తూ, వైద్యాన్ని కేవలం వ్యాపారంగా చూడకుండా సామాజిక దృక్పథంతో రోగులకు సేవలు అందించాలన్నారు . ఆసుపత్రి వైద్యులు డాక్టర్ మీసా రోహిత్ ఎంబిబిఎస్,ఎండి క్రిటికల్ కేర్ మరియు ఊపిరితిత్తుల ప్రత్యేక వైద్య నిపుణులు, డాక్టర్ కూరపాటి శ్రీలేఖ ఎంబిబిఎస్, డిజిఓ స్త్రీ ప్రసూతి వైద్య నిపుణురాలు ఇరువురు యువ వైద్యులు కోదాడలో సేవలు అందించడానికి ముందుకు రావడం అభినందనీ యమన్నారు. ఆసుపత్రిలో 24 గంటలు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు .ఈకార్యక్రమంలో కారింగుల అంజి, డాక్టర్ దశరథ,డాక్టర్లు రామారావు, అశోక్, గౌరీనాథ్, ప్రసాద్,కరుణశ్రీ, సురేష్, కొత్తమాసు జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు..

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో వేములవాడ పట్టణంలో 14, 19 వార్డుల్లో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేశారుఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికర రాకేష్, కౌన్సిలర్లు తూము మధు,అన్నారం శ్రీనివాస్, కుమ్మరి శిరీష శ్రీనివాస్, తోట రాజు, కొండా శేఖర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గోపూజ

**నీలగిరి వార్త హుజూర్ నగర్**

రూరల్...మండల పరిధిలోని బూరుగడ్డ శ్రీ ఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామివారి దివ్య క్షేత్రంలో ప్రతి శుక్రవారం గోపూజ నిర్వహించబడుతుంది శుక్రవారం సందర్భంగా గోపూజ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి సహకరించిన వారు: ములుగు భాస్కర్ వీణ దంపతులు. జూలకంటి ఉపేందర్ రావు మమత దంపతులు,ఈ కార్యక్రమంలో. ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు అర్చకులు హరీష్ కుమారా చార్యులు. మరియు సత్యనారాయణ. వెంకటేశ్వర్లు. వీరస్వామి. నరసయ్య. లక్ష్మి. అరుణమ్మ. ప్రవళిక. కావ్య. ప్రశాంతి. మరియు ఆలయ సిబ్బంది వై కిరణ్ గౌడ్. వై రమేష్. వై ఉపేందర్. తదితరులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఐదో వార్డ్ కౌన్సిలర్ శ్రీకన్య సేవ్యనాయక్

**దేవరకొండ నీలగిరి వార్త**

గిరిజన సమాజానికి శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ ఆరాధ్య దైవమని దేవరకొండ ఐదో వార్డ్ కౌన్సిలర్శ్రీ కన్య సేవ్య నాయక్ అన్నారు. శ్రీశ్రీశ్రీ సంతు సేవలల్ 287వ, జయంతిని పురస్కరించుకొని దేవరకొండ లోని సంత్ సేవాలాల్ దేవాలయంలో జరిగిన జయంతి వేడుకల్లో ఐదవ వార్డు కౌన్సిలర్ శ్రీ కన్య సేవ్య నాయక్ శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె సంత్ సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన యొక్క స్ఫూర్తిని కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్ అజయ్ కుమార్, 16 వార్డ్ కౌన్సిలర్ రూప్ల నాయక్, పాపా నాయక్ ,నారాయణ నాయక్, రామ్ సింగ్ నాయక్ , పాండు నాయక్ ,ఆర్ పాండు నాయక్, రమేష్ నాయక్, మీసేవ రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## వేములవాడ రూరల్ మండల పరిధిలో గల ప్రజలు అప్రమత్తం గా ఉండగలరు.వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం

- చిరుత అడుగులను గుర్తిస్తున్న ఫారెస్ట్ అధికారులు .
- వేములవాడ మున్సిపల్ పరిధిలోని హన్మక్కపల్లి లో చిరుత సంచారం.

**నీలగిరి వార్త వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండల పరిధిలో గల హన్మక్కపల్లి గ్రామానికి చెందిన రోమాల భూమయ్య అనే రైతుకి చెందిన పొలం దగ్గర కట్టేసిన ఆవు దూడ పై చిరుత దాడి చేసి చంపినట్టు ఫారెస్ట్ అధికారులు తెలిపారు. వేములవాడ పట్టణ శివారులోని హన్మక్కపల్లి వరకు చిరుత సంచారం వుంది కాబట్టి వేములవాడ రూరల్ పరిధిలో గల గ్రామాల ప్రజలు అప్రమత్తం గా ఉండగలరు.ఈ సందర్భంగా ఎస్ ఐ వెంకట్రాజం మాట్లాడుతూ ప్రజలు పొలం వద్దకు వెళ్ళేటప్పుడు ఒంటరిగా వెళ్లకుండా ఉండాలి అని,పొలం వద్ద పశువులను రాత్రి పూట ఉండకుండా ఇంటి వద్ద కట్టేసుకోవాలి అని, రాత్రి పూట పొలం వద్దకు వెళ్లకుండా ఉండాలి అని, చిరుత సంచారం గుర్తిస్తే సమాచారం ఇవ్వాలి అని తెలిపారు.



# మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్షాది కి సన్మానం

- వ్యవసాయ మార్కెట్ కనకదుర్గ ఆలయ కమిటీ సభ్యుల ఆద్వర్యంలో

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ లోని కనకదుర్గ అమ్మవారి ఆలయం నందు మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్షాది ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ఉప్పల సత్యనారాయణ మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్షాదిని కాంగ్రెస్ పార్టీ చైర్మన్ గా ప్రకటించడం, వారు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం చాలా సంతోషకరమని అన్నారు. పట్టణ ప్రజలు తమ సమస్యలను తెలియజేస్తే వారు పరిష్కరిస్తారని , కాబట్టి ప్రజలందరూ కూడా ఏ వార్డులో ఏ సమస్య ఉన్న వారి సమస్యలు కౌన్సిలర్ ల ద్వారా చైర్మన్ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ తనను సన్మానించిన కనకదుర్గ ఆలయ కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ కనకదుర్గ ఆలయ కమిటీ చైర్మన్ ఉప్పల సత్యనారాయణ, ఉపాధ్యక్షులు తూడి విద్యాసాగర్, చల్లా సత్యనారాయణ, ప్రదాన కార్యదర్శి మిర్యాల కొండలరావు, ట్రెజరర్ ముప్పారపు బాబురావు, మార్కెట్ సెక్రటరీ ముకర్రం, కౌన్సిలర్లు నాగుల వాసు, విజయకుమార్, రాచకొండ శ్రీనివాస్, దంతాల వీరయ్య, , ఆడ్తి వ్యాపారులు కమిషన్ దారులు పాల్గొన్నారు.





## దేవరకొండ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రి అందజేత

**దేవరకొండ నీలగిరి వార్త**

బాలికలకు విద్యా ప్రాముఖ్యత ఎంతో అవసరమని విద్యా వికాసం ద్వారానే బాలికలు స్వసక్తితో స్వాలంబన దిశగా అడుగులు వేయడం కోసం విద్యయే ప్రధానం కావాలని దేవరకొండ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ నల్లమాద నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం ముదిగొండ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థినిలకు 52 పరీక్ష ప్యాడ్ లను అందించి ప్లాస్టిక్ నిర్మూలన ,పర్యావరణ పరిరక్షణ , పరీక్షలు అంటే భయాన్ని వీడాలని, చిన్నపిల్లలకు క్యాన్సర్ నివారణ కోసం తీసుకోవాల్సినటువంటి జాగ్రత్తలపై ఆయన అవగాహన చేశారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జెడ్ సి వనం శ్రీనివాసులు , ప్రధానోపాధ్యాయులు ప్రధానోపాధ్యాయురాలు హనుమకుమారి భాగ్యలక్ష్మి, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## కన్నుల పండువగా పార్వతి పరమేశ్వర కల్యాణ మహోత్సవం

**గట్టుప్పల్,నీలగిరి వార్త ప్రతినిధి ,ఫిబ్రవరి 20**

గట్టుప్పల్ మండలం తెరటుపల్లి గ్రామంలోని భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో 81వ, వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి శ్రీ పార్వతి పరమేశ్వర కళ్యాణ మహోత్సవం అత్యంత అంగరంగ వైభవంగా,వేద పండితులు మాడ పాపయ్య శర్మ, పాల పవన్ శర్మ మంత్రోచ్చారణతో కన్నుల పండువగా జరిగింది. ముందుగా ఉదయం సుప్రభాత సేవతో మొదలుకొని శివునికి రుద్రాభిషేకం, బావనారుషి భద్రావతి, మార్కండేయ స్వామి, శివ స్వాహకార యజ్ఞం నిర్వహించారు. పాలకవర్గం గ్రామ ప్రజా ప్రతినిధులు పెద్దలు, పరిసర గ్రామాల ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. విచ్చేసిన భక్తులకు ఎలెయాదయ్య లక్ష్మమ్మ కుమారుడు సాయికుమార్ మానసదంపతులుఅన్నదాతగా ముందుకు వచ్చి అన్నదానం చేశారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సింగం వెంకటేశం, మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరమల్ల శ్రీశైలం,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సర్పంచ్ నామని జగన్నాథం, ఉప సర్పంచ్ శివకుమార్,మాజీ ఎంపీటీసీ గౌరిగి సత్తయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు చనమల్ల వెంకటరమణారెడ్డి, పద్మశాలి సంఘం, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడల్లో

- టేబుల్ టెన్నిస్‌లో వరంగల్‌కు స్వర్ణం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడల్లో వరంగల్ కమిషనరేట్ పతకాల వేట కొనసాగిస్తోంది. సైబరాబాద్‌లో నిర్వహిస్తున్న 4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్‌లో భాగంగా శుక్రవారం జరిగిన టేబుల్ టెన్నిస్ ఓపెన్ కేటగిరీలో కానిస్టేబుల్ తులసీదాస్ అద్భుత ప్రదర్శన కనబరిచారు. ప్రత్యర్థులపై పైచేయి సాధించి స్వర్ణ పతకాన్ని సాధించారు. ఈ సందర్భంగా పతక విజేతను టీమ్ మేనేజర్‌తో పాటు సహచర క్రీడాకారులు అభినందించారు.



## ఇందిరమ్మ ఇళ్లు నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం బుద్దారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్వతు కనకయ్య ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలికూరి నాగరాజు,కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు భూక్యా చిన్న నాయక్, నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడవల్లి నాగరాజు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గట్టిగుండ్ల విజయ్,లంజపల్లి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా క్షేత్రంలోనే పాలన.. కార్యకర్తలే మా బలం!

- మంత్రి ఆశయాలకు అనుగుణంగా ఏదులాపురం అభివృద్ధి
- మున్సిపల్ చైర్‌పర్సన్ కార్యాలయాన్ని ప్రారంభించిన తుంబూరు
- అట్టహాసంగా ప్రారంభోత్సవం.. తరలివచ్చిన శ్రేణులు

**ఖమ్మం (దులాపురం) ,**
**నీలగిరి వార్త ప్రతినిధి ఫిబ్రవరి 20:**

"అధికారం అంటే గద్దె మీద కూర్చోవడం కాదు.. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం క్షేత్రస్థాయిలో శ్రమించడం" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు సాయి గణేష్ నగర్ (రోడ్డు నంబర్ 8) లో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.

**మంత్రి సంకల్పానికి తోడుగా**

ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మార్గదర్శకత్వంలో ఏదులాపురం మున్సిపాలిటీని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. "ఈ కార్యాలయం కేవలం నాలుగు గోడల మధ్య నడిచేది కాదు.. ఇది ప్రజల కష్టాలను పంచుకునే వేదిక కావాలి. చైర్‌పర్సన్ అనిత ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలి" అని ఆయన



దిశానిర్దేశం చేశారు. కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని, వారి సమస్యలను కూడా ఈ కార్యాలయం వేదికగా పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.

**అభివృద్ధిలో రాజీ పడం..**

మున్సిపల్ చైర్‌పర్సన్ అనిత మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో గెలిపించిన ప్రజలకు, తనకు అండగా నిలిచిన మంత్రి పొంగులేటికి కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపాలిటీలో పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ, రోడ్లు, తాగునీటి సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వార్డు కౌన్సిలర్లు, పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలకు కివి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ఈ నెలలో జరిగినటువంటి మండల స్థాయి పోటీలలో కిక్ బాక్సింగ్ యోగా పోటీలలో విజయం సాధించి ఇటీవల కరీమాబాద్ లో జరిగిన జిల్లా స్థాయి కిక్ బాక్సింగ్ యోగా పోటీలలో జూడో పోటీలలో విజయం సాధించి రాష్ట్రస్థాయి హైదరాబాదులో జరిగే పోటీలలో స్థానిక కరీమాబాద్ కివి పాఠశాల విద్యార్థులు అర్హత సాధించినారు. పథకాలు సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైనటువంటి విద్యార్థినీ విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ దాసి సతీష్ మూర్తి, వైస్ ప్రిన్సిపల్ అన్నదేవర ప్రవీణ్ కుమార్,సంతోష్, గోచికొండ రవితేజ, కుమారస్వామి ఇతర అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు స్థానికులు అభినందించారు. కిక్ బాక్సింగ్ సల్ల.సాత్విక్ జీ. లలిత్,యోగా తుమ్మ. బాలకృష్ణ,జూడో నానా. చంద్రహాస్, పల్లకొండ.సచిన్.




# ఫిబ్రవరి 24 నుండి మార్చ్ ఒకటి వరకు

- బట్టల బజార్ శ్రీ బాల నగర వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

శుక్రవారం శ్రీ బాలానగర వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో శ్రీవారి ఉత్సవ సేవాసమితి సభ్యులు మాట్లాడుతూ దివి 24-02-2026 మంగళవారం నుండి 01-03-2026 ఆదివారం వరకు బ్రహ్మోత్సవములు మన సేవా సమితి ఆధ్వర్యంలో జరుగ నున్నవి.కావున సభ్యులు అందరూ సకుటుంబంగా ప్రతి రోజు పాల్గొని స్వామి వారి ఆశీస్సులు, తీర్థ ప్రసాదాలను స్వీకరించ గలరు. ముఖ్యముగా తమతో విన్నవించుట ఏమనగా ప్రతి రోజు ఉదయం, సాయంత్రం జరుగు స్వామి వారి మూల మంత్ర హవనం లో సంకల్పం చేయించు కోగలరని ఇట్టి సంకల్పం హవనం వలన ఆర్థిక ఇబ్బందులు, శారీరక, మానసిక సమస్యలు దూరం అవుతాయి. కావున సభ్యులు తప్పక సంకల్పం చేయించుకో గలరని మనవి.25-02-2026 బుధవారం రోజున సాయంత్రం శేష వాహన సేవలో మేల్కోట పీఠ శ్రీ శ్రీ శ్రీ శఠకోపముని రామానుజ జీయర్ స్వామివారు విచ్చేసి మంగళాశాసనాలు అనుగ్రహించెదరు. 26-02-2026 గురువారం శ్రీ సుదర్శన నారసింహ హోమం (ఇష్టి) లో దివి 27-02-2026 శుక్రవారం జరుగు స్వామి వారి ఎదుర్కోలు ఉత్సవం,శ్రీనివాస కళ్యాణంలో పాల్గొన గలరు.దివి 28-02-2026 శనివారం రోజున జరుగు శ్రీ



మహాలక్ష్మి హోమం, అమ్మవారి కి సారె రథోత్సవంలో పాల్గొనగలరు.దివి 01-03-2026 ఆదివారం రోజున ఉదయం చక్రస్నానం, మహా పూర్ణాహుతి అనంతరం సాయంత్రం స్వామి వారికి విశేషంగా జరిగే పుష్పయాగంలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరుతున్నామని సమావేశంలో శ్రీవారి ఉత్సవ సేవ సమితి సభ్యులు తెలియజేశారు .

## కొమ్మాల జాతర ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించిన

**ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి.**

శుక్రవారం గీసుగొండ మండలం కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర ఏర్పాట్లపై అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అంతకముందు జాతర పరిసర ప్రాంతాలను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఫిబ్రవరి 23వ తేదీ నుండి జాతర ప్రారంభం కానున్న సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు.ప్రధానంగా తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. దాదాపు 1కోటి రూ నిధులు వెచ్చించి దేవాలయం వరకు రహదారి విస్తరణ పనులను చేపట్టామని అన్నారు.కొమ్మాల జాతర విజయవంతం చేయాలని కోరారు.



# నగరం లో మీడియన్ లు జంక్షన్ లు పరిశుభ్రం గా ఉండేలా చర్యలు

- నగర మేయర్ గుండు సుధారాణి.
- హార్టికల్చర్ అధికారులతో నిర్వహించిన సమావేశం లో పాల్గొన్న మేయర్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

నగరం లో మీడియన్ లు జంక్షన్ లు పరిశుభ్రం గా ఉండేలా హార్టికల్చర్ అధికారులు తగు చర్యలు చేపట్టాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అన్నారు.శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ ఛాంబర్ లో హార్టికల్చర్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో మేయర్ పాల్గొని సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నగరం లోని మీడియన్ లలో మొక్కలు ఎండిపోకుండా వాటరింగ్ చేయాలని అన్నారు. మీడియన్ ల నిర్వహణ కోసం టెండర్లు ఆహ్వానించిన తరుణం లో కాంట్రాక్టర్ల తో మాట్లాడుతూ నిర్దేశిత సమయంలో పనులు ప్రారంభించాలని ఆదేశించారు, హార్టికల్చర్ అధికారులు పనుల తీరును అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని వరంగల్ ఓ సిటి ప్రాంతంలోని త్రిభుజాకారం లో(ట్రయాం గిల్)గల ప్రాంతాన్ని పార్కుగా రూపొందించాలని, మామునూరు ప్రాంతం లో ఎయిర్ పోర్టు ఏర్పాటు కానున్న దృష్ట్యా కడిపికొండ నుండి నాయుడు పెట్రోల్ పంప్ జంక్షన్ వరకు మీడియన్ లలో మొక్కలను నాటాలని, లక్ష్మీ మెగా టౌన్షిప్ ప్రాంతంలో మియా



వాకీ ప్లాంటేషన్ చేపట్టడానికి స్థానికం గా ఉన్న స్థితి గతులను టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ అధికారులు అంచనా వేసి ఏర్పాటు చేయాలని, రాంపూర్ డంప్ యార్డ్ ఎంట్రన్స్ ప్రాంతం లో మొక్కలను నాటించాలని, నగరం లో మీడియన్ లతో పాటు జంక్షన్ లు పరిశుభ్రం గా ఉండేలా హార్టికల్చర్ అధికారుల పర్యవేక్షణ కొనసాగాలని మేయర్ అన్నారు.ఈ సమావేశం లో సి హెచ్ ఓ రమేష్ హెచ్ ఓ లక్ష్మారెడ్డి హార్టికల్చర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## టేబుల్ టెన్నిస్ క్రీడలో కాంస్య పథకాన్ని కైవసం చేసుకున్న

- వరంగల్ పోలీస్ కమిషనర్.




**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

సైబరాబాద్ కమీషనర్ ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న నాల్గవ రాష్ట్రస్థాయి పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ లో టేబుల్ టెన్నిస్ గెజిటెడ్ అధికారుల విభాగంలో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారు.

# అమెరికా కు తలవంచి దేశ ప్రతిష్టను, ప్రయోజనాలను కేంద్ర ప్రభుత్వం తాకట్టు

- వరంగల్ జిల్లా విస్తృత సమావేశంలో.
- సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ జి నాగయ్య.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

శుక్రవారం ఉదయం 11 గంటలకు సిపిఎం పార్టీ వరంగల్ జిల్లా విస్తృత సమావేశం పార్టీ జిల్లా కార్యాలయం ఉరుసుగుట్ట వద్ద రామా సురేందర్ భవన్లో సిపిఎం జిల్లా నాయకులు సింగారపు బాబు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి నాగయ్య మాట్లాడుతూ పెట్టుబడి దారి వ్యవస్థ అత్యున్నత వికృత రూపం ఎలా ఉంటుందో ట్రంపు నాయకత్వ లో అమెరికా చేస్తున్న దాడులు ఆక్రమణలు విధ్వంసాలు రుజువు చేస్తున్నాయని అన్నారు. సుంకాల పేరుతో ప్రపంచ దేశాలను అమెరికా బెదిరిస్తూ ఉందని మన దేశం పైన కూడా సుంకాలు విధించి హెచ్చరికలు చేసిందని ప్రపంచ దేశాలలో అనేక దేశాలు ట్రంపు చర్యలను వ్యతిరేకంగా ఖండిస్తుండగా పెద్ద ప్రజాస్వామ్య దేశమైన మన దేశ కేంద్ర బిజెపి ప్రభుత్వం ఈ సంఘటనలపై ఒక్క మాట కూడా మాట్లాడడం లేదు. అమెరికా సామ్రాజ్యవాదానికి తలవంచి దేశ ప్రయోజనాలను ప్రతిష్టను బిజెపి ప్రభుత్వం తాకట్టు పెడుతున్నదని విమర్శించారు. దీనిని ప్రజలందరూ వ్యతిరేకించాలని సామ్రాజ్యవాద ఆగడాలను ఎండగట్టాలని కోరారు. వెనిజులా అధ్యక్షుని అతని సతీమణిని నిర్బంధించడం నిర్బంధించడం అన్యాయం అన్నారు. ఇతర దేశాల సార్వభౌమాధికారం మీద అమెరికా పెత్తనం చెలాయించడానికి అధికారం ఎవరిచ్చారు అని ప్రశ్నించారు. పెట్టుబడి దారి విధానాల వల్ల ఆయాదేశాలలో నిరుద్యోగం, ఉపాధి లేమి విపరీతంగా పెరుగుతుందన్నారు. భారత దేశంలో మోడీ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి తూట్లు పొడిచే విధంగా ప్రయత్నం చేస్తుందని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి దాని స్థానంలో విబిజి రాంజీ అనే కొత్త



దాన్ని ప్రవేశపెట్టిందని దీనివల్ల వ్యవసాయ కార్మికులు ఇబ్బందులపాలై కూలి దొరకని స్థితి ఎదురై పని దినాలు తగ్గిపోయే పరిస్థితి ఉందన్నారు. కార్మిక చట్టాలను రద్దుచేసి లేబర్ కోడ్లు తీసుకువచ్చి బలవంతంగా కార్మికుల మీద రుద్దుతూ కార్పొరేట్ శక్తులకు లాభం చేకూర్చే విధంగా బిజెపి ప్రభుత్వం పరిపాలన చేస్తుందన్నారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలన్నీ కార్పొరేట్ శక్తులకు అమ్మకానికి పెట్టిందని వీటన్నిటికీ వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య మాట్లాడారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నలిగింటి రత్నమాల, కోరబోయిన కుమారస్వామి, నమిన్ల స్వామి, ఆరూరి కుమార్, బోళ్ల సాంబయ్య, ఎండి బషీర్, పలదాసు దుర్గయ్య, యా రా ప్రశాంత్, ఈసం పల్లి బాబు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# కాంగ్రెస్‌కి డిస్ క్వాలిఫికేషన్ పై నైతిక అర్హత ఉందా? - గడిల శ్రీకాంత్ గౌడ్ ప్రశ్న

**పటాన్ చెరు/ నీలగిరి వార్త**

ఇస్నాపూర్ మున్సిపల్ కౌన్సిలర్ డిస్‌క్వాలిఫికేషన్‌పై కాంగ్రెస్ ప్రెస్‌నోట్ విడుదల చేసిన సందర్భంగా, పార్టీకి ఆంటీ–డిఫెక్షన్‌లో మాట్లాడే నైతిక హక్కు ఉందా అని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ జెడ్పీటీసీ, న్యాయవాది గడిల శ్రీకాంత్ గౌడ్ ప్రశ్నించారు. 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరినప్పుడు స్పీకర్ డిస్‌క్వాలిఫై చేయకపోవడం ద్వంద్వమా అని, ఇది 'దయ్యాలు వేదాలు'లా ఉందని విమర్శించారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యేల డిఫెక్షన్‌పై స్పీకర్ మౌనంపార్టీ ద్రోహం చేసిన ఎమ్మెల్యేలను డిస్‌క్వాలిఫై చేయలేదు.అసెంబ్లీ స్పీకర్ పదవి దుర్వినియోగం!గడిల శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ, "ప్రజల కళ్లెదుట 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారు. ఆధారాలు ఉన్నా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పదవి అధికారాన్ని దుర్వినియోగం చేసి వారిని డిస్‌క్వాలిఫై చేయలేదు" అన్నారు. ఇప్పుడు మున్సిపల్ కౌన్సిలర్ విషయంలో డిస్‌క్వాలిఫికేషన్ కోరడం విడ్డూరత అని, మున్సిపల్ ఎన్నికల్లో అనైతిక పద్ధతులతో అత్యధిక స్థానాలు గెలిచిన కాంగ్రెస్ నైతికత గురించి మాట్లాడటం హాస్యాస్పదమని తెలిపారు.

**వాట్సాప్ మెసేజ్‌తో ప్రజాప్రతినిధి హక్కులు రద్దు చేయలేం**

ఎలక్ట్రానిక్ ఆధారాలకు సర్టిఫికేషన్ తప్పనిసరి.. చట్టపరమైన అంశాలు ప్రజల ముందు!వాట్సాప్ మెసేజ్ బ్లూ టిక్స్‌తో విప్ ఉల్లంఘన నిరూపించలేమని గౌడ్ స్పష్టం చేశారు. డిస్‌క్వాలిఫికేషన్‌కు విప్ చట్టబద్ధంగా జారీ అవ్వాలి, సరైన విధంగా తెలియజేయబడాలి, కచ్చిత ఉల్లంఘన ఉండాలని చెప్పారు. భారత సాక్ష్యాధార చట్టం సెక్షన్ 65దీ ప్రకారం వాట్సాప్ స్క్రీన్‌షాట్‌లకు సర్టిఫికేషన్ అవసరమని, లేకపోతే ఆధారాలు బలహీనమని వివరించారు. తెలంగాణ మున్సిపాలిటీస్ చట్టం 2019, సహజ న్యాయ సూత్రాల ప్రకారం ప్రజామాండేట్‌ను రద్దు చేయడం తీవ్రమైన చర్య అని హెచ్చరించారు.




**ఆంటీ–డిఫెక్షన్ నిబంధనలు శిక్షాత్మకం..**

నిరూపణ భారం కాంగ్రెస్‌పైఏ సందేహం ఉంటే ప్రతినిధి ప్రయోజనానికే.. చట్టం, ఆధారాలు మాత్రమే పరిగణన!ఆంటీ–డిఫెక్షన్ చట్టం శిక్షాత్మక స్వభావం కలిగినది, నిరూపణ భారం ఫిర్యాది చేసినవారిపైనే ఉంటుందని గడిల శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. ఇది ఏ పార్టీకి మద్దతు లేదా వ్యతిరేకత కాదు, చట్ట పరిపాలన, న్యాయ ప్రక్రియ, ఆధారాల ప్రమాణాలు, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ మాట అని చెప్పారు. ప్రెస్ ప్రకటనలు కాకుండా చట్టం, ఆధారాల ఆధారంగా నిర్ణయించాలని, రాజ్యాంగ ప్రజాస్వామ్యంలో విధానం ప్రజల సంకల్పానికి కవచమని ఆయన అభిప్రాయపడ్డారు.అడ్వకేట్ గా, రాజ్యాంగ కార్యకర్తగా ప్రజల ముందు ప్రస్తావిస్తున్నాను – గడిల శ్రీకాంత్ గౌడ్ఈ విషయాన్ని ప్రజల ముందు ప్రస్తావిస్తున్నానని, ఇది రాజకీయ నాయకుడిగా కాకుండా అడ్వకేట్, రాజ్యాంగ కార్యకర్తగా చేస్తున్నానని మాజీ జెడ్పీటీసీ గడిల శ్రీకాంత్ గౌడ్ స్పష్టం చేశారు. ఈ ప్రకటన సంగారెడ్డి జిల్లా రాజకీయాల్లో

# ఆన్లైన్ మోసాలు, యాంటీ డ్రగ్స్ పై స్కూల్ విద్యార్థులకు షీ టీం అవగాహన

**సుల్తానాబాద్ ఫిబ్రవరి-20 నీలగిరి వార్త**

రామగుండం సిపి ఆదేశాల మేరకు, షీ టీమ్ ఇంచార్జి ఎస్సై లావణ్య ఆధ్వర్యంలో సుల్తానాబాద్, లో జిల్లా పరిషత్ హై బాయ్స్ హై స్కూల్ విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత ఆన్లైన్ మోసాలపై యాంటీ డ్రగ్స్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ఎవరైనా చెడు గా మాట్లాడిన, ప్రవర్తించిన తల్లిదండ్రులకు చెప్పాలని, వాటి నుంచి ఎలా బయటపడటం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని, ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు కాల్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని, స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు వెళ్లి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని, వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే వంద నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు మౌనిక, సురేష్,హెడ్ మాస్టర్ పద్మశ్రీ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..




# బీరంగూడ గుట్టపై మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతం

## - హుండీలో రూ.8.62 లక్షలు!

**అమీన్‌పూర్/ నీలగిరి వార్త ఫిబ్రవరి 20**

సంగారెడ్డి జిల్లా బీరంగూడ గుట్టపై వెలసిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు భక్తుల అపార విశ్వాసంతో అంగరంగ వైభవంగా ముగిశాయి. హుండీ, దర్శన టికెట్లు, టెండర్లు, అన్నదాన విరాళాలతో మొత్తం రూ. 80.92 లక్షలు సమకూరాయి!దేవస్థానం చైర్మన్ బైసా సుధాకర్ యాదవ్, ఈవో శశిధర్ గుప్తా ఆధ్వర్యంలో దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ రంగారావు సమక్షంలో హుండీ లెక్కింపు జరిగింది. మహాశివరాత్రి సందర్భంగా భక్తులు సమర్పించిన హుండీ ఆదాయం రూ. 8,62,677, దర్శన టికెట్లు, టెండర్లు, అన్నదాన విరాళాలతో కలిపి మొత్తం రూ. 80,92,132 సమకూరాయి.పోలీస్, విద్యుత్ శాఖలకు ప్రత్యేక ధన్యవాదాలు ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన పోలీస్ అధికారులు, విద్యుత్, తాగునీరు, మున్సిపల్ సిబ్బంది, అమీన్‌పూర్ ఎమ్మార్వో, దాతలు, వాలంటీర్లు, మీడియా మిత్రులకు చైర్మన్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో ఆలయ అభివృద్ధి కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.--- బైసా సుధాకర్ యాదవ్, చైర్మన్, శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం.











# శుక్రవారం సభలి ద్వారా ప్రజారోగ్య పర్యవేక్షణ

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ బ్యూరో నీలగిరి వార్త**

శుక్రవారం సభల్లో అంగన్వాడి, వైద్య సిబ్బంది ద్వారా నివేదిక తెప్పించుకుని ప్రజారోగ్యాన్ని పర్యవేక్షిస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.చొప్పదండి మండలం చాకుంట అంగన్వాడి కేంద్రం ఆవరణలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ తల్లీపిల్లల ఆరోగ్యానికి, పోషణకు శుక్రవారం సభ ఎంతగానో దోహదం చేస్తుందని అన్నారు. పిల్లల ఆరోగ్యం పై ఎలాంటి సందేహాలు ఉన్నా శుక్రవారం సభలో ప్రభుత్వ వైద్యునికి తెలియజేయాలన్నారు. ప్రతినెలా అంగన్వాడి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి గ్రామాల వారీగా ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన నివేదిక తెప్పించుకొని పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. బరువు తక్కువగా ఉన్న శిశువుల పట్ల ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, అలాంటి పిల్లలను గుర్తించి వారి ఎదుగుదలకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అతిగా బరువు తక్కువ ఉన్న చిన్నారులను ఎన్ఆర్సి లో చికిత్స అందించి సాధారణ బరువు పెరిగేలా చూస్తున్నామని తెలిపారు. శుక్రవారం సభలో 95 శాతం మంది మహిళలు ఆరోగ్య మహిళ వైద్య పరీక్షలను సద్వినియోగం చేసుకున్నారని, 245 మంది మహిళలకు రెండవ దఫా స్క్రీనింగ్ పూర్తయిందని, ఇది మంచి విషయమని అన్నారు. శుక్రవారం సభలో ఏర్పాటు చేసే హెల్త్ క్యాంపులను కూడా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మహిళా సర్పంచులు శుక్రవారం సభ నిర్వాహణకు ప్రత్యేక శ్రద్ధ చూపడం అభినందనీయమని అన్నారు. పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులు పరీక్షలు పూర్తయ్యేంతవరకు పిల్లలను కచ్చితంగా ప్రతిరోజు బడికి, ప్రత్యేక తరగతులకు పంపించాలని కోరారు. అనంతరం గర్భిణీలకు సీమంతాలు, శిశువులకు అన్నప్రాసన నిర్వహించారు.




# సూరారంలో మహిళ సమైక్య సంఘం భవనానికి భూమి పూజ

**నీలగిరి వార్త / చిన్న శంకరంపేట శుక్రవారం 20**

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండల పరిధిలోని సూరారం గ్రామంలో మహిళ సమక్య సంఘం భవనానికి సర్పంచ్ చిలుక నాగరాజు శుక్రవారం భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మెదక్ ఎమ్మెల్యే రోహిత్ సహకారంతో గ్రామంలో మహిళ సమైక్య భవనానికి రూ. 10 లక్షలు నిధులు మంజూరు చేశారని. తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. అభివృద్ధి విషయంలో పార్టీలకతీతశీగ అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ నాంపల్లి, గ్రామ సర్పంచ్ చినుకు నాగరాజు, ఉప సర్పంచ్ రావణ పోయిన మల్లేశం, పాలకవర్గం సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు శంభుని రాజకుమార్ గౌడ్, చింతల సత్యనారాయణ, తలకొక్కుల కృష్ణ, కొండపురం శ్రీనివాస్, రాయ భూపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# నాగర్ కర్నూల్ జిల్లాలో ఘోర ప్రమాదం

## కారు బైక్ ఢీ..ఒకరు మృతి

**నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 20 నీలగిరి వార్త**

కారు బైక్ ఎదురెదురుగా ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన నాగర్ కర్నూల్ జిల్లాలోని వనపట్ల గ్రామ శివారులోని ప్రధాన రహదారిపై శుక్రవారం చోటుచేసుకుంది. జిల్లా కేంద్రంలోని బీసీ కాలనీలో నివాసం ఉంటున్న గన్నోజు సురేష్ చారి (40) వృత్తి రీత్యా దారువాజా కొలతలు తీసుకునేందుకు తన బైక్ పై పెద్దకొత్తపల్లి వెళ్లి తిరిగి పట్టణానికి వస్తుండగా హైదరాబాద్ ప్రాంతానికి చెందిన వారు నాగర్ కర్నూల్ నుండి సోమశిల వైపు కారులో వెళ్తున్న క్రమంలో కారు బైక్ ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో బైకుపై ప్రయాణిస్తున్న సురేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా జనరల్ ఆసుపత్రికి తరలించి భార్య రాణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

# గ్రామాల సంక్షేమం, అభివృద్దే - ప్రజా పాలన ప్రభుత్వం లక్ష్యం

## - ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి

### పులిజాల కారువంగా బ్రిడ్జి ఏర్పాటుకు కృషి

**నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 20 నీలగిరి వార్త**

తెలకపల్లి:గ్రామాల సంక్షేమం అభివృద్దే తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన ప్రభుత్వం లక్ష్యమని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలానికి చేరుకున్నవారు మండలం పరిధిలోని కార్వంగ గ్రామంలో మంజూరైన నూతన సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కార్వంగ గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం ద్వారా ప్రజలకు సౌకర్యవంతమైన, ఆరోగ్యకరమైన రవాణా సదుపాయం కలుగుతుందని అన్నారు. అనంతరం పులిజాల నుండి కార్వంగ గ్రామం మధ్య ఉన్న వాగు కారణంగా రైతులు మరియు గ్రామస్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిశీలించిన వారు త్వరలోనే ఆ వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టి రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

# సైన్స్ మ్యూజియం పునరుద్ధరణ పనులు పరిశీలించిన జిల్లా కలెక్టర్

**కరీంనగర్ నీలగిరి వార్త**

జిల్లా కేంద్రంలోని పురాతన పాఠశాల పరిధిలోగల జిల్లా సైన్స్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ మ్యూజియంలో పునరుద్ధరణ పనులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. అటల్ టింకరింగ్ ల్యాబ్, రోబోటిక్ ల్యాబ్ ఏర్పాటు చేయనున్న గదులను పరిశీలించారు. విద్యార్థులు తయారుచేసిన ఆర్ట్ క్రాఫ్ట్ ప్రదర్శన గురించి పలు సూచనలు ఇచ్చారు. బిర్లా ప్లాంటోరియం నుండి సప్లై చేయబడిన ఇన్ఫినిటీ వెల్ , డిఎన్ఏ మోడల్, బయాలజికల్ మోడల్స్, గ్లోబ్ మోడల్, మ్యాగ్నెటిక్ లైన్స్, వరల్డ్ క్లాక్, సోలార్ పవర్ వంటి ఎగ్జిబిట్ లను పరిశీలించారు.








Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

## 5 లక్షల 50వేల విలువ గల రెండు రోజుల ఎల్వోసి మంజూరు చేపించిన రాష్ట్ర ప్రభుత్వ విప్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని రుద్రంగి మండల కేంద్రానికి చెందిన పుట్కపు రశ్మిత కు అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి తెలియ జేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించ వలసిందిగా ఆదేశిస్తూ మరియు ప్రభుత్వం నుండి 3 లక్షలు రూపాయలు మోరాయిపల్లి గ్రామనికి చెందిన పల్లె హార్దిక్ 2 లక్షల 50 వేలు ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేపించారు కాగ ఎల్ఓసి మంజూరు చేపించడం పట్ల బాధిత కుటుంబ సభ్యుల హర్షం వ్యక్తం చేస్తున్నారు.





LA SRINIVASULU,
LLM., MBA.,
TO CHIEF MINISTER
RNMENT OF TELANGANA

Room No.3,
Dr.B.R.Ambedkar
Secretariat H
Ph.No. 040-
Fax No. 040-

CHIEF MINISTER'S OFFICE

Lr. No.2006/CMRF-LOC/2026, Dated:19-02-2026

To
The Director,
M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82.

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82 towards treatment of individuals-Reg.

Ref:- 1. Letter from the SRI SRINIVAS AADI , Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP, dt.:18-02-2026

@@@

The Hon'ble Chief Minister desires that the treatment of Putukap Rashmitha, D/O Mahesh, H.No 12-24 , Rudrangi, RAJANNA SIRCILLA to b extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount Rs.3,00,000/-(Rupees Three Lakh Only) to undergo ENDOVASCULA COILING.

Necessary action may please be taken for providing treatment to th individual and send the bill after completion of the treatment.

With best wishes,

Yours sincere

(Vemula Srinivasul

Copy to:
SRI SRINIVAS AADI ,
Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP
Copy to:
Putukapu Rashmitha,
D/O Mahesh,
H.No 12-24 , Rudrangi, RAJANNA SIRCILLA

Note:- This letter does not require physical signature and this certificate can be verified b scanning QR code printed on this letter.

# ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఏమి అభివృద్ధి చేశారో ప్రజలకు వివరణ ఇవ్వాలి





- బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి లక్ష్మీనరసింహారావు పై ఆరోపణలు చేస్తే ఊరుకోము.

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని వేములవాడ బిఆర్ఎస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు అలోచించి, మాట్లాడటం నేర్చుకోండి బీఆర్ఎస్ పార్టీ బీఫాం పై గెలిచిన కౌన్సిలర్ మీ పార్టీలోకి ఎలా తీసుకుంటరు అభివృద్ధి అంశం డిబేట్ పెట్టండి ప్రజలకు వివరించండి దళిత సామజిక వర్గానికి అన్యాయం చేశారు ఆది శ్రీనివాస్ ఒకే వర్గానికి పదవులు ఇచ్చారు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఎన్ని పార్టీలు మారారో, ఎన్ని కండువాలు కప్పుకున్నారో ప్రజలందరికి తెలుసు కాంగ్రెస్ నాయకులు ఏడుస్తున్నారు ఆది శ్రీనివాస్ మోసం చేసారని కాంగ్రెస్ లో కుమ్ములాటలు ఎక్కువైయ్యాయి నిన్న మాట్లాడిన మున్సిపల్ చైర్మన్ పుల్కశీ రాజు,వైస్ చైర్మన్ నరాల శేఖర్ కూడా గతంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారే అనీ గుర్తుంచుకో వాలన్నారు ఈ ప్రెస్ మీట్ లో వెంగళ శ్రీకాంత్ గౌడ్, వాసాల శ్రీనివాస్ సిరిగిరి చందు,గోలి మహేష్,కందుల క్రాంతి కుమార్,జోగిని శంకర్,గుడిసె సదా నందం,వెంకట్ రెడ్డి,రేగుల రాజేశం, నిమ్మశెట్టి రాజు,సినియర్ నాయకులు సత్య నారాయణ రెడ్డి,కమలాకర్ రెడ్డి,రాధకిషన్ రావు,రాంబాబు,గోస్కుల నర్సయ్య ,మామీండ్ల కనకయ్య,చందనం శ్రీనివాస్, ప్రేమ్ చారీ,ఉమర్,మీర్యాల సంతోష్,పోతు అనీల్, రఫీ ,అల్లాడి శ్రీనివాస్,బోల్లం దేవ రాజు ఆసద్,రాజు,శివరాజ్, నాయకుల, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామగుండం మేయర్ మహంకాళి స్వామికి ఘన సన్మానం..!!

- నగరాభివృద్ధికి మేయర్‌కు మా పూర్తి మద్దతు : అప్పాసి అప్పసి శ్రీనివాస్.

**నిలగిరి వార్త: పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: ఫిబ్రవరి 20 :**

రామగుండం మునిసిపల్ కార్పొరేషన్ కు నూతన మేయర్‌గా ఎన్నికైన మహంకాళి స్వామి ను రామగుండం టౌన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఘనంగా సన్మానించారు. పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి తమ అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అప్పసి శ్రీనివాస్ మాట్లాడుతూ, రామగుండం ప్రజలు అభివృద్ధిని కోరుకుంటూ మహంకాళి స్వామిని మేయర్‌గా ఎన్నుకున్నారని అన్నారు. నగర అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదల, పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారం వంటి అంశాల్లో మేయర్ ముందడుగు వేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పారదర్శక పాలన అందించాలని కోరుతూ, కాంగ్రెస్ పార్టీ తరపున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. రామగుండం నగరం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి రాష్ట్రంలో ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రామగుండంటౌన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు అప్పసి శ్రీనివాస్, గట్టు శ్రీనివాస్,చిలుక రామ్మూర్తి,సదానందం,కిషోర్,మురళి.మేయర్ కి శుభాకాంక్షలు తెలుపుతూ భవిష్యత్తులో మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.



# కోనరావుపేట మండలం కొండాపూర్ ఇసుక రీచ్ వద్ద ఘోరం





- అధికారుల నిర్లక్ష్యానికి బలైపోయిన మరో ప్రాణం
- గ్రామస్తుల మొర ఆలకించని వైనం నిజామాబాద్ వ్యక్తి దుర్మరణం
- అధికారుల అండతోనే ఇసుక రవాణా?- ట్రాక్టర్ కింద పడి నిజామాబాద్ గ్రామానికి చెందిన రవి గౌడ్ మృతి...
- పరాయి గ్రామాలకు అనుమతులే ప్రాణాంతకమయ్యాయా? తహసీల్దార్ తీరుపై స్థానికుల ఫైర్!

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

అధికారుల మొండి వైఖరి, నిబంధనలకు విరుద్ధంగా ఇస్తున్న అనుమతులు నేడు ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకున్నాయి. కోనరావుపేట మండలం కొండాపూర్ ఇసుక రీచ్ నుంచి ఇసుక రవాణాకు అనుమతి ఇవ్వడం స్థానికంగా తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. శుక్రవారం జరిగిన ప్రమాదంలో నిజామాబాద్ గ్రామానికి చెందిన తాళ్లపల్లి రవి గౌడ్ అనే వ్యక్తి ట్రాక్టర్ కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. గత కొన్ని రోజులుగా కొండాపూర్ ఇసుక రీచ్ నుంచి వేరే గ్రామాలకు రవాణా చేయవద్దని, దీనివల్ల భూగర్భ జలాలు అడుగంటిపోవడమే కాకుండా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని గ్రామస్తులు అధికారులకు మొరపెట్టుకుంటూనే ఉన్నారు. అయిన ప్పటికీ, ఉన్నతాధికారుల అండదండలతో వేరే ప్రాంతాల వారికి అనుమతులు మంజూరు చేయడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మా గ్రామానికి చెందిన ఇసుకను అడ్డగోలుగా తరలిస్తూ మా ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు అని గ్రామస్తులు మండిపడుతున్నారు. ఎవరి స్వార్థం కోసం, ఏ అధికారుల అండతో ఈ రవాణా సాగుతోందని వారు ప్రశ్నిస్తున్నారు. ఈ ప్రమాదానికి కారకులైన వారిపై, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన తహసీల్దార్ మరియు సంబంధిత అధికారులపై తక్షణమే విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, ఇసుక రవాణాను తక్షణమే నిలిపివేయాలని గ్రామస్తులు మరణించిన బాధితులు పట్టుబడుతున్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం ధర్మారం గ్రామానికి చెందిన మల్లబోయిన మహేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబ సభ్యులను, తంగళ్ళపల్లి లింగయ్య అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, మాజీ ఎంపీపీ చంద్రయ్య గౌడ్ సీనియర్ నాయకులు పొన్నం పర్షరాములు, నాగుల రాజు, సిద్ధంశెట్టి శ్రీనివాస్, కొమ్ము ఎల్లయ్య, ప్రశాంత్, గోపాల్, శివ తేజ తదితరులు ఉన్నారు.



# వేములవాడ పట్టణంలో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే

- కరీంనగర్ జాతీయ గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్.

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే చేస్తున్న కరీంనగర్ గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ జాతీయ గణాంక శాఖ 2026వ సంవత్సరానికి గాను ప్రజల ఉపాధి స్థితిగతులపై పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే నిర్వహిస్తున్న సర్వేల్లో భాగంగా వేములవాడ పట్టణంలో గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ సర్వే నిర్వహించారు ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పట్టణాలు గ్రామాలను ఎంపిక చేసుకుని ప్రజల ఉపాధి స్థితిగతులపై సర్వేలో భాగంగా మొదట సాధారణ వివరాలతో సర్వే చేసిన అనంతరం ట్యాబ్ ద్వారా పట్టణంలోని కొన్ని కుటుంబాలను ఎంపిక చేసి, మూడు నెలల పాటు నెలకు ఒకసారి పూర్తి సర్వే చేసి ప్రత్యేక ట్యాబ్లో వివరాలు నమోదు చేస్తామని గుర్రం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు తొలి విడతలో కుటుంబ యజమాని పేరు సభ్యులు వారి విద్యా అర్హతల గురించి చదువు మానేసిన ఉన్నత చదువులు వృత్తివిద్య కోర్సులు ఉద్యోగం స్వయం ఉపాధి వివరాలు రోజువారి కూలీ అయితే వారంలో ఏ పని చేశారో ఎన్ని గంటలు పని చేశారో ఎంత వేతనం పొందారో వివరాలతో పాటు మహిళలు స్వయం ఉపాధి పొందే వాళ్ళు అయితే వారి ఆదాయ వివరాలను కూడా నమోదు చేసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో గణాంకశాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ వేములవాడ మున్సిపల్ కమిషనర్ కే సంపత్ కుమార్ మున్సిపల్ మేనేజర్ సంపత్ రెడ్డి వేములవాడ ఎమ్మార్వో జయంత్ కుమార్ ఎంపీడీవో బింగి కీర్తన ఎంపీ ఎస్ఓ కురుకుంట్ల తిరుపతి ,మున్సిపల్ బిల్ కలెక్టర్ జ్యోతి మరియు శ్రీనివాస్ మున్సిపల్ మెప్మా సెక్షన్ సిబ్బంది ఆర్ పి ఎదురుగట్ల లక్ష్మి మున్సిపల్ సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## మనాల తెలంగాణ గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో మైండ్స్ పార్క్ ప్రోగ్రామ్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లోని మానాల తెలంగాణ గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో మైండ్స్ పార్క్ ప్రోగ్రామ్ నిర్వహించ బడుతుంది ఈ కార్యక్రమం ద్వార విద్యార్థుల విద్యా నైపుణ్యాన్ని పెంపొందించడం తో పాటు గణితం విషయాలను మరియు కంప్యూటర్ సైన్స్ లో భాగంగా సాంకేతిక విద్య ద్వారా ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ కోర్సు ను సులభంగా నేర్పిస్తూ వారిలో నేర్చుకునే సామర్థ్యాన్ని అభివృద్ధి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు మా పాఠశాలలో మైండ్స్ పార్క్ ప్రోగ్రామ్ విజయవంతంగా నడవడానికి 5 ఝుజ్ఞ్శీజూం మా స్టూడెంట్స్ కోసం ఇచ్చినందుకు మరియు ఇట్టి ప్రోగ్రామ్ కి సహకరిస్తున్న మేనేజర్ శ్రీ వికాస్ ఒమర్ అసోసియేట్ మేనేజర్ శివప్రసాద్ ప్రాజెక్ట్ లీడర్ మల్లికార్జున కోఆర్డినేటర్ శ్రీ బన్నీ, భీమరావు కి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.ప్రతిభ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఐసిటి రేవతి మరియు ఉపాధ్యాయులు కూడా పాల్గొని విజయవంతం చేశారు.



# కొనసాగుతున్న సహకార సమ్మె

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : సహకార సంఘ ఉద్యోగుల తమ డిమాండ్ల సాధన కొరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించడం లేదని నిరసిస్తూ సహకార సంఘ ఉద్యోగస్తులు నిరవాదిక రిలే నిరాహార దీక్షలు మూడవ రోజుకు చేరుకున్నాయి. కొవ్వూరు పట్టణం లో జిల్లా సహకార కేంద్ర బ్యాంకు వద్ద బ్యాంకు పరిధిలోని సహకార సంఘం ఉద్యోగులు తమ డిమాండ్ల పరిష్కారం కోరుతూ నినాదాలు చేస్తూ సమ్మెను శుక్రవారం కొనసాగించారు. ఈ సందర్భంగా దొమ్మేరు సొసైటీ కార్యదర్శి కరిబండి ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర సహకార సంఘ ఉద్యోగుల ఐక్యవేదిక పిలుపుమేరకు సహకార సంఘాల ఉద్యోగస్తులు మూడవ రోజు సమ్మెలో పాల్గొన్నామని తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం సమ్మెను కొనసాగుతుందని గత కొంతకాలంగా ప్రభుత్వానికి తమ సమస్యలు తెలియజేశాం కానీ ఇప్పటివరకు ప్రభుత్వం స్పందించలేదని తమ న్యాయమైన కోరికలను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు చావా ప్రసాద్, అమజాల నాగేశ్వరరావు, పసలపూడి రవికుమార్,బైపిన సాయి రామకృష్ణ, హర్ష వర్ధన్ సహకార సంఘ ఉద్యోగస్తులు సిబ్బంది పాల్గొన్నారు.




# గ్రామాభివృద్ధిలో సర్పంచుల పాత్ర అత్యంత కీలకం

## జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 20 నీలగిరి వార్త**





గ్రామాల సర్వతోముఖాభివృద్ధిలో సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పేర్కొన్నారు. కల్వకుర్తి డివిజన్ పరిధిలోని 116 గ్రామాలకు చెందిన నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు జిల్లా కేంద్రంలోని ఐడిఓసి ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన రెండో విడత శిక్షణా తరగతులను శుక్రవారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ...., స్థానిక సంస్థల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించడం ద్వారా ప్రభుత్వం మహిళా శక్తికి మరింత బలాన్ని ఇచ్చిందని తెలిపారు. మహిళా సర్పంచులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గ్రామాల్లో నిధులు, విధులను పారదర్శకంగా వినియోగిస్తూ సమగ్ర అభివృద్ధి దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత సర్పంచులపై ఉందన్నారు. తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలను నిరంతరం పర్యవేక్షిస్తూ లోటుపాట్లు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించేందుకు కృషి చేయాలని మార్గనిర్దేశం చేశారు. గ్రామ పాలనలో కుటుంబ సభ్యుల జోక్యానికి అవకాశం ఇవ్వకుండా, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పనిచేయాలని, పారదర్శక పాలన ద్వారా రిజర్వేషన్లకు సార్థకత చేకూర్చాలని సూచించారు. గ్రామపంచాయతీలకు వచ్చే నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ సమన్వయంతో ముందుకు సాగాలని తెలిపారు. ప్రజలతో మమేకమై పారదర్శకంగా పాలన సాగించాలని, గ్రామంలో నెలకొని ఉన్న పరిస్థితులపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకుంటే సమస్యలను పరిష్కరించేందుకు వీలుంటుందని సూచించారు. పన్నులు, ఇతర స్థానిక వనరుల ద్వారా సమకూరే ఆదాయ వనరులపై దృష్టిని కేంద్రీకరించాలని, ఆదాయం సమకూరితే ప్రజోపయోగ పనులను చేపట్టి మౌలిక సదుపాయాలను మరింతగా మెరుగుపర్చుకోవచ్చని అన్నారు. వినూత్న ఆలోచనలతో పలెల ప్రగతికి పాటుపడుతూ మంచి గుర్తింపు పొందాలని కలెక్టర్ తెలిపారు. నిధులు, విధులను సక్రమంగా వినియోగిస్తూ, అందరి సమన్వయంతో గ్రామాల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలని మార్గనిర్దేశం చేశారు. ప్రజల అవసరాలను గుర్తిస్తూ, ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాల్సిన గురుతర బాధ్యత సర్పంచుల పై ఉందని కలెక్టర్ సూచించారు. రెండో విడతలో కల్వకుర్తి, ఊర్కొండ, వెల్దండ, చారకొండ, వంగూరు మండలాలకు చెందిన 116 మంది సర్పంచ్‌లకు ఐదు రోజులపాటు శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. పంచాయతీరాజ్ చట్టం, గ్రామాభివృద్ధి కార్యక్రమాల అమలు విధానం, ఆర్థిక నిర్వహణ, సామాజిక బాధ్యతలు, పారదర్శక పాలన అంశాలపై సమగ్ర అవగాహన కల్పించనున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అమరేందర్, డిప్యూటీ సీఈఓ గోపాల్ నాయక్, డి.ఎల్.పి.ఓలు, ఎంపీడీవోలు, నూతన సర్పంచులు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నల్లమలలో అరుదైన నక్షత్రపు తాబేలు

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 20 నీలగిరి వార్త**



నాగర్ కర్నూల్ జిల్లా నల్లమల అభయారణ్యంలో అరుదైన నక్షత్రపు తాబేలు లభించింది. ఇటీవల అటవీ ప్రాంతంలో జరిగిన అగ్నిప్రమాదంతో పెద్ద మొత్తంలో గడ్డి దగ్ధమవడంతో చిన్న జంతుజాలం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో శుక్రవారం ఈ ఘటన చోటుచేసుకుంది. ఐటీడీఏ మెడికల్ ఆఫీసర్ డా. కళ్యాణ్ సాగర్ బ్రహ్మగిరి నుండి అచ్చంపేటకు వస్తుండగా నల్లమల అటవీ ప్రాంతం మధ్యలో రోడ్డు దాటుతున్న భారీ పరిమాణంలో ఉన్న నక్షత్రపు తాబేలు ఆయనకు కనిపించింది. సమీపంలో మంటలు వ్యాపిస్తున్నాయని గమనించిన ఆయన వెంటనే తాబేలను రక్షించి అచ్చంపేట అటవీ శాఖ అధికారులకు అప్పగించారు. అటవీ అధికారులు మాట్లాడుతూ నక్షత్రపు తాబేలు అంతరించిపోతున్న అరుదైన జాతికి చెందినదని, నల్లమలలో కొద్దికొద్దిగా మాత్రమే సంచరిస్తుందని తెలిపారు. అటవీ అగ్నిప్రమాదాల సమయంలో వన్యప్రాణులను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎఫ్ఆర్ఓ అబ్దుల్ సుగూర్, ఎఫ్ఎస్వో నరేంద్ర అభినందించారు.



# కల్వకుర్తి పట్టణంలోని వికాస్ ఎక్సలెంట్ స్కూల్ నందు పోక్సో చట్టం, ఉమెన్ ట్రాఫికింగ్, చైల్డ్ మ్యారేజ్, పై అవగాహన







**నాగర్ కర్నూల్ , ఫిబ్రవరి 20 నీలగిరి వార్త**


జిల్లా ఎస్పీ.డా.సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు జిల్లా షీ టీం బృందం ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలోని వికాస్ ఎక్సలెంట్ స్కూల్ నందు ఈవిటిజింగ్, పోక్సో చట్టం, ఉమెన్ ట్రాఫికింగ్, చైల్డ్ మ్యారేజ్, సైబర్ క్రైమ్,డయల్ 100 వంటి వాటి గురుంచి అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళలు,విద్యార్థినులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి బెదిరింపులకు భయపడవద్దని , ప్రయాణం చేసే అమ్మాయిలు, మహిళలు కచ్చితంగా "ı సేఫ్ " యాప్ ని డౌన్లోడ్ చేసుకొని ప్రయాణంలో ఉన్నపుడు తప్పకుండా యాప్ ను ఉపయోగించుకోవాలని సూచించారు. జిల్లా లో రద్దీ ప్రదేశాలలో షి టీం బృందంతో నిరంతర పర్యవేక్షణ ఉందని, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని, సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. మహిళలు ఎవరైనా వేధింపులకు గురైతే వెంటనే 100 లేదా 8712657676 నెంబర్ కు ఫోన్ చేసి వారి సమస్యలు, వివరాలు పోలీసులకు తెలుపుతే తక్షణ సహాయం అందుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ పద్మ, వెంకటయ్య ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రగతి నగర్ లో నారాయణరెడ్డి పార్క్ స్థలం కబ్జా

**వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**హైడ్రాకు బిఎస్ఎస్ఎఫ్ ప్రెసిడింగ్ మెంబర్ ఆశాజ్యోతి నెట్వర్క్ ప్రెసిడెంట్ రమణి మల్యాల ఫిర్యాదు**

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 20 నీలగిరి వార్త**



నిజాంపేట్ సర్కిల్ పరిధి ప్రగతి నగర్ సర్వేనెంబర్ 312, 313 కోలన్ నారాయణ రెడ్డి పార్క్ లో సుమారుగా 500 గజాలు ఆక్రమించుకుని భారీ భవనం నిర్మించారు అని ఆశాజ్యోతి నెట్వర్క్ ప్రెసిడెంట్ రమణి మాల్యాల ఆరోపించారు. శుక్రవారం హైడ్రా కమిషనర్ కు కలిసి ఫిర్యాదు చేసిన సందర్భంగా రమణి మాల్యాల మాట్లాడుతూ..నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఫిర్యాదు చేస్తే టౌన్ ప్లానింగ్ వాళ్ళు వచ్చి విచారణ జరిపి వెళ్లారని , కానీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యకరంగా ఉందని అన్నారు. అదే భవనాన్ని ఆనుకుని ఉన్న మూడు స్థలాలకు కూడా అనుమతి తెచ్చుకున్నట్టు సమాచారం ఉందని,పార్కుని ఆక్రమించుకుని 500 గజాలు ఆక్రమణ జరిగిన భవనంలో 10 కుటుంబాలు నివసిస్తున్నాయి అని తెలిపారు. అది అక్రమ భవనమని తెలిసి కూడా వాళ్ళు కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. వారికి వెంటనే నోటీసులు జారీ చేసి అక్రమ భవనాన్ని కూల్చి ఏదైతే 500 గజాలు ఉందో పార్క్ కి అప్పగించాలని కోరారు . కొత్తగా ఆ బిల్డింగ్ ని అనుకుని ఉన్న వరుసగా మూడు ప్లాట్ ఓనర్స్ కూడా అదే విధంగా పార్కుని ఆక్రమించుకుని ఆ బిల్డింగులు కట్టడానికి తయారవుతున్నారు కాబట్టి వెంటనే హైడ్రా అధికారులు చర్యలు చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు.



# వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమం

**సుల్తానాబాద్ ఫిబ్రవరి-20 నీలగిరి వార్త**

వార్డు సభ్యుల ఐదు రోజుల శిక్షణలో భాగంగా నాలుగవ రోజు మహిళా శిశు సంక్షేమంపై సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా పరిషత్ సీఈవో కె నరేందర్, మాట్లాడుతూ గర్భిణీ మహిళల బాలింతల ఆరోగ్యం కొరకు అంగన్వాడి సెంటర్ల ద్వారా పౌష్టికాహారం అందజేయడం జరుగుతుందని, అలాగే వేధింపులు గృహింస వల్ల ఇబ్బందుల పడే మహిళలు ఆడపిల్లల సంక్షేమం కొరకు సఖి సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, అనాధ పిల్లల కోసం హాస్టల్ వసతి కల్పించడం జరుగుతుందని అలాగే ఆడ పిల్లల పట్ల ఎలాంటి వివక్ష చూపకుండా ఉన్నత చదువులు చదివించాలని అన్నారు. శిక్షణ కార్యక్రమానికి హాజరైన ఉపసర్పంచులు వార్డు సభ్యులకు తెలియజేశారు. అలాగే గ్రామాలలో ప్రతి వార్డు స్థాయిలో ఉన్న సమస్యలను గుర్తించి గ్రామపంచాయతీ ద్వారా వాటిని పరిష్కరించుకునేందుకు తగు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి దివ్యదర్శన్ రావు మండల పంచాయతీ అధికారి మౌనిక అదనపు సిడిపిఓ అంగన్వాడీ సూపర్వైజర్లు సంబంధిత పంచాయతీ కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు..




# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సన్మానం చేసిన

**మాజీ జెడ్పిటిసి కేసిరెడ్డి వెంకట్రావమ్మ చిన్నారెడ్డి**

**మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ మధుసూదన్ రెడ్డి**

**ఉమ్మడి మండలాల ఇన్చార్జి గోవిందు శ్రీధర్ రెడ్డి**

**చిన్నంబావి మండలం నీలగిరి వార్త**

చిన్నంబావి మండల పరిధిలోని వివిధ గ్రామాలలో పర్యటించిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి. చిన్నంబావి మండల పరిధిలోని టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జడ్పిటిసి కేసిరెడ్డి వెంకట్రావమ్మ చిన్నారెడ్డి, మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ మధుసూదన్ రెడ్డి, శాలువతో మర్యాదపూర్వకంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ని సన్మానించడం జరిగింది. చిన్నంబాయి మండలంలోని వివిధ గ్రామాల తాజా మాజీ సర్పంచులు, వివిధ గ్రామాల సీనియర్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# మాదక ద్రవ్యాలు పై విద్యార్థులకు అవగాహన

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మాదక ద్రవ్యాలు బారిన పడి జీవితాలను పాడు చేసుకోవద్దని ప్రచారం చేస్తూ తాళ్లపూడి పోలీస్ మరియు విధ్యా శాఖ ఆధ్వర్యంలో తాళ్లపూడి మండలం అన్నదేవరపేట లో స్కూల్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులతో ఎస్ఐ రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడి ఆరోగ్యాన్ని జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని డ్రగ్స్ మహమ్మారి ఎందరో జీవితాలను నాశనం చేసిందని డ్రగ్స్ జోలికియా ఎవరో వెళ్ళవద్దని మరియు పోలీస్ చట్టాలు గురించి, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఈ.ఓ .2 నెహ్రూజి, హైస్కూల్ ప్రధానో పాధ్యాయురాలు రాధిక పాల్గొన్నారు.




# వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన వైసిపి నాయకులు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి వైయస్సార్సీపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే,కొవ్వూరు నియోజకవర్గ కోఆర్డినేటర్ తలారి వెంకట్రావు సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గా తోట రామకృష్ణ నియమితులైన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం ఇచ్చి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ సందర్భంగా తోట రామకృష్ణ వైయస్ జగన్మోహన్ రెడ్డితో మాట్లాడుతూ నియోజవర్గ కార్యకర్తని రాష్ట్రస్థాయిలో పదవి బాధ్యతలు అప్పగించడం చాలా సంతోషకరం అని. పార్టీ పిలుపుమేరకు ఏమి ఆదేశాలు ఇచ్చినా శక్తి వంచనం లేకుండా కృషి చేసి మరల మరొక్కసారి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసేవరకు కష్టపడి పనిచేస్తాను అని జగన్ కి తెలియచేశారు.



# మా గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించండి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**


తాళ్లపూడి - తాళ్లపూడి మండలం ప్రజలు జంగారెడ్డిగూడెం గోపాలపురం కోయిలగూడెం వెళ్లేందుకు బస్సు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కొవ్వూరు పట్టణం లో ఏ.పి.ఎస్.ఆర్.టి.సి బస్సు డిపో ఉన్నప్పటికి, కొవ్వూరు నియోజకవర్గం లోని తాళ్లపూడీ మండల పరిధి లోని ప్రజలు సమీపం లో వున్న అన్నదేవరపేట, గోపాలపురం మండలం చిట్యాల కు గాని నియోజకవర్గ కేంద్రం గోపాలపురం వెళ్లుటకు గతం లో జంగారెడ్డిగూడెం సర్వీస్ ఉండేది. ప్రస్తుతం ఈ రూట్లో బస్ లు లేక పోగా జంగారెడ్డిగూడెం డిపో బస్ లు తాళ్లపూడి మీదుగా కాకుండా, పంగిడి, దేవరపల్లి మీదుగా వెళుపోతున్నాయి. గోపాలపురం, జంగారెడ్డిగూడెం వెళ్ళుటకు బస్సు సర్వీస్ లు తాళ్ళపూడి మండలం ప్రజలకు లేక వ్యయ ప్రయాసలు భరించవలసి వస్తుంది. కావున దయచేసి కాపవరం, మలకపల్లి, తాళ్ళపూడి, అన్నదేవరపేట మీదుగా జంగారెడ్డిగూడెం వెళ్ళుటకు బస్సు సర్వీస్ లు నడుపమని కొవ్వూరు డిపో మేనేజర్ నాయక్ ను కలిసి తెలుగు దేశం పార్టీ నాయకులు కొప్పాక జవహర్ కుమార్ వినతిపత్రాన్ని అందించినట్లు తెలిపారు.



# వైసిపి జిల్లా అధ్యక్షులు వేణుని కలిసిన తోట

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గా తోట రామకృష్ణ గ నియమితులైన సందర్భంగా మాజీ మంత్రి వర్యులు,తూర్పుగోదావరి జిల్లా వైసిపి పార్టీ అధ్యక్షులు చెల్లిబోయిన వేణు గోపాల కృష్ణ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్చం ఇచ్చి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసిన తోట రామకృష్ణ.



# ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి ఆర్యవైశ్య కుటుంబాల్లో ఇటీవల యుక్త వయస్సు దాటిపోతున్నా వివాహాలు చేయటం గురుంచి మంచి ఆలోచన చేయటం లేదని, అలాగే పిల్లల్లో దైవం పట్ల శ్రద్ధ పెరిగేలా వాసవి చరిత్ర పఠనం నేర్పించాలని రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ పేర్కొన్నారు. తాళ్లపూడి మండల ఆర్య వైశ్య సంఘ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆర్య వైశ్య సంఘ నూతనకమిటీ తో పాటు తాళ్లపూడి సంఘం, మహిళ సంఘ నూతన కమిటీల తో జిల్లా అధ్యక్షులు వెలగా శ్రీరామ మూర్తి ప్రమాణ స్వీకారం చేయించారు. ఆయన మాట్లాడుతూ దాన గుణం, సేవా గుణం లో ఆర్య వైశ్యలు ముందు ఉండడం తో పాటు రాజకీయాల్లో కూడా చురుకు గా ఉండాలని అన్నారు. జనాభాలో అధిక సంఖ్య లో ఉన్నప్పటికీ, ఆర్య వైశ్యులు మైనారిటీ ల గానే ఉన్నామని, ఎన్నో సేవ కార్య. క్రమాలను స్వంత సంపాదనతో ఖర్చు చేసే ఆర్యవైశ్యులు కులగణ లో ఆర్య వైశ్యులుగా నమోదు చేయించు కోవాలని కోరారు. తాళ్లపూడి మండల ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం నిర్వ హించారు. తాళ్లపూడి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా అప్పన రాజా, కార్యదర్శి గా గోకవరపు మాణిక్యం, ఉపాధ్యక్షులు గా కొండూరి ప్రసాదరావు, మండా శ్రీనివాసరావు, కొత్త చిన్నబాబు, సహాయ కార్యదర్శి కొత్త నాని, కోశాధికారిగా కొల్లేపర అయ్యప్ప, కార్యవర్గ సభ్యులు గా టి.ఎన్.బి. గుప్త, శ్రీకాకోళపు రామకృష్ణగా పదవి ప్రమాణ స్వీకారం చేసారు. అనంతరం మహిళా సంఘం చేత కూడా ప్రమాణ స్వీకారం చేయించారు ఈ కార్య క్రమానికి రైస్ మిలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సింహాద్రి జనార్దనరావు అధ్యక్షత వహించారు. సంఘాలకు గౌరవ అధ్యక్షులుగా వున్నారు. ప్రమాణ స్వీకారానికి ముందుగా అతిధులు స్థానిక కన్యకా పరమేశ్వరి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమం లో నుదురుమాటి శ్రీనివాస్, వందనపు జగన్నాధం, నారాయణపు విశేశ్వ రావు, కొండూరి శ్రీరామ చంద్ర మూర్తి, అప్పన జగదీశ్, అధిక సంఖ్యలో పలు ప్రాంతల నుంచి ఆర్యవైస్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాని కి వ్యాఖ్యాతగా పరస రాధాకృష్ణ వ్యవహరించారు.



# సహకార సంఘాల ఉద్యోగుల నిరవధిక సమ్మె

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించడం లేదని నిరసిస్తూ సహకార సంఘ ఉద్యోగస్తులు నిరవాదిక రిలే నిరాహార దీక్షలు చేపట్టారు రాష్ట్ర సహకార సంఘం ఉద్యోగుల ఐక్య వేదిక పిలుపుమేరకు తాళ్లపూడి డిసిసిబి బ్యాంకు వద్ద గోపాలపురం తాళ్లపూడి మండల సహకార సంఘం ఉద్యోగులు ధర్నా చేపట్టారు. సంఘ ఉద్యోగస్తులు అధ్యక్షుడు బొర్రా రామచంద్రం మాట్లాడుతూ మాట్లాడుతూ రాష్ట్ర సహకార సంఘ ఉద్యోగుల ఐక్యవేదిక పిలుపుమేరకు సహకార సంఘాల ఉద్యోగస్తులు సమ్మెలో పాల్గొన్నామని తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కారం కోసం సమ్మెను కొనసాగుతుందని ఉద్యోగుల పదవీ విరమణ వయసు 62 సంవత్సరాలు పెంచాలని జీవో నెంబర్ 36ని వెంటనే అమలు చేయాలని 2019 తర్వాత నియమించిన సిబ్బందిని పర్మినెంట్ చేయాలని 2019-24 వేతన సవరణ అమలు చేయాలని గ్రాట్యుటీ చట్టాన్ని అమలుపరిచి చట్టం ప్రకారం గ్రాట్యుటీ చెల్లింపులు చేయాలని డిఎల్ఎస్ఎస్ ద్వారా ఉద్యోగుల జీతాలు చెల్లించాలని సొసైటీ లాభనష్టాల సంబంధం లేకుండా సిబ్బందికి జీతాలు చెల్లించాలని అర్హులైన ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని ఐదు లక్షల ఆరోగ్య బీమా కల్పించాలని సర్వీసులో మరణించిన ఉద్యోగులను ఆదుకోవడానికి రు. 20 లక్షల టర్మ్ ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేస్తూ. గత కొంతకాలంగా ప్రభుత్వానికి తమ సమస్యలు తెలియజేశాం కానీ ఇప్పటివరకు ప్రభుత్వం స్పందించలేదని తమ న్యాయమైన కోరికలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు మేన్ని పోసారావు , పాపాల శ్రీనివాస్ కిలపర్తి గంగాధర్ కొల్లి శేఖర్ హర్ష వర్ధన్ కేత పోసారావు సహకార సంఘ ఉద్యోగస్తులు సిబ్బంది పాల్గొన్నారు.



# సిపిఐ జిల్లా స్థాయి శిక్షణ తరగతులు జయప్రదం చేయండి

**మంత్రాలయం, ఫిబ్రవరి 20 నీలగిరి వార్త**

మంత్రాలయం మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో మార్చి నెల 1,2,3, తేదీలలో జరుగు జిల్లా స్థాయి సైతాంతిక శిక్షణ తరగతులు కరపత్రాలను సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మునెప్ప, ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం హిందూ ముస్లింల మధ్య మత ఘర్షణ సృష్టించి భారత రాజ్యాంగం పౌరులకు ఇచ్చినటువంటి మత స్వేచ్ఛ మత సామరస్యత భంగం కలిగించేటువంటి పద్ధతుల్లో లౌకిక వ్యవస్థని దెబ్బతీస్తున్నారు. విభిన్న సంస్కృతులు మతాలున్నటువంటి భారత దేశంలో ఉన్నటువంటి ప్రజలందరూ భారతీయులే అన్నటువంటి స్నేహపూరితమైనటువంటి వాతావరణాన్ని కలిగించేందుకు మత సామరస్యత కాపాడేందుకు భారత పౌరులకు ప్రశ్నించే హక్కును విమర్శించే హక్కును దూరం చేసే పద్ధతుల్లో ప్రశ్నించే వారిని తీవ్రవాదులుగా అసాంఘిక శక్తులుగా చూపిస్తూ ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారు, భారత రాజ్యాంగంలోని లౌకిక సామ్యవాద పదాలను తీసివేసి భారత దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు కలిగించే విధంగా వ్యవహరిస్తున్నారు కర్నూల్ జిల్లాలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గ్రామాల్లో శాఖలు ఏర్పాటు చేసి పేద ప్రజలకు అండగా నిలబడి జిల్లాలోని పెత్తందారులకు ఫ్యాక్షనిస్ట్ రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి పదుల సేవలో ప్రాణ త్యాగాలు చేసిన చరిత్ర సిపిఐ కి కలదు. కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం 20000 కోట్ల రూపాయల కేటాయించాలని నిరంతరం కరువు కాటకాలకు గురవుతున్నటువంటి కర్నూలు జిల్లా అభివృద్ధి చెందాలంటే పెండింగ్లో ఉన్నటువంటి సాగు నీటి ప్రాజెక్టులు వేదవతి ,గుండ్రేవుల రిజర్వాయర్ ఆర్ డి ఎస్ కుడికాలువ కు నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి భాస్కర్ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు రంగన్న, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి తామస్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఎం. రాజు తదితరులు పాల్గొన్నారు.



# తుపాకీ బుల్లెట్లు స్వాధీనం కేసు నమోదు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మండలం ఐ. పంగిడి గ్రామంలో శుక్రవారం పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా సమీర్ హుస్సేన్ అని అతను అనుమానాస్పదంగా తిరుగుతుండగా అతని తనిఖీ చేయగా 15 తుపాకీ బుల్లెట్లు లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కొవ్వూరు రూరల్ ఎస్సై శ్రీహరి మాట్లాడుతూ సమీర్ హుస్సేన్ అనే వ్యక్తి వద్ద నుండి చిన్న బుల్లెట్లు 9 పెద్ద సైజు బుల్లెట్లు 6 స్వాధీనం చేసుకున్నామని కేసు నమోదు చేశామని ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సమీర్ హుస్సేన్ అనే వ్యక్తి దేచర్ల గ్రామంలో ఒక గ్లాస్ కంపెనీలో పని చేస్తున్నాడని 8 సంవత్సరాల క్రితం ఫ్యామిలీతో ఇక్కడికి వచ్చారని సమీర్ హుస్సేన్ కి జర్నీ లో ఆదిత్యానాథ్ అనే వ్యక్తి పరిచయమయ్యారని లోనాలుగు రోజులు అతను ఇంటి వద్ద ఉన్నాడు ఆ టైంలో ఆదిత్యనాథ్ వద్ద ఉన్న వ్యాపను మరియు బుల్లెట్స్ ఉండగా అతను వద్దనుండి సమీరు 15 బుల్లెట్లు తీసుకోవడం జరిగింది అని ఆదిత్యనాథ్ సఫారీలు చేసేవాడని అతని వద్దనుండి సమీర్ హుస్సేన్ బుల్లెట్లు తీసుకున్నాడని 2018 సంవత్సరం అల్మాబాద్ పోలీస్ స్టేషన్లో సమీర్ పై 5 ఐదు కేసులు నమోదయి ఉన్నాయని అతని పట్టుకుని త్వరలో అరెస్టు చేస్తామని బుల్లెట్లు సప్లై చేసిన వ్యక్తిని కూడా అరెస్ట్ చేస్తామని ఈ కేసు ని సీఐ విజయబాబు ఆధ్వర్యంలో విచారణ జరుగుతుందని ఎస్సై శ్రీహరి తెలియజేశారు.



# మాధవరం చెక్ పోస్ట్ వద్ద కర్నాటక మద్యం పట్టివేత

**మంత్రాలయం, ఫిబ్రవరి 20 నీలగిరి వార్త**

మంత్రాలయం మండలం మాధవరం గ్రామంలో అంతరాష్ట్ర చెక్పోస్ట్ దగ్గర సేబ్ అధికారులు వాహనాలు తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో రాయచూరు జిల్లా చెందిన ఉరుకుందు అనే వ్యక్తి టూ వీలర్ వాహనం పై 48 కర్ణాటక మద్యం టెట్రా ప్యాకెట్లు దొరికినట్లు సేబ్ సిఐ వరప్రసాద్ తెలిపారు. ఎవరైనా కర్ణాటక మద్యం సరఫరా చేసిన అమ్మిన అలాంటి వారి పైన కఠిన చర్ల తప్పవని ఆయన తెలిపారు. ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ హనుమేష్, కానిస్టేబుల్స్ రమణ, బాబు,శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.






# ఉస్తాద్ నుంచి 22న మరో సాంగ్ విడుదల

గబ్బర్‌సింగ్’ తర్వాత పవన్ కల్యాణ్ - డైరెక్టర్ హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న సినిమా ’ఉస్తాద్ భగత్‌సింగ్’. మార్చి 26న ఈ చిత్రం విడుదల కానున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా చిత్ర బృందం ప్రమోషన్స్‌లో జోష్ పెంచింది. ఇప్పటికే ఓ పాటను రిలీజ్ చేయగా.. తాజాగా ’ఆరా ఆఫ్ ఉస్తాద్’ సాంగ్ ప్రోమోను పంచుకుంది. పూర్తిపాటను ఈ నెల 22న విడుదల చేయనుంది. విజువల్స్, మ్యూజిక్‌ని బట్టి ఈ సాంగ్ పవర్‌ఫుల్‌గా ఉండనున్నట్లు తెలుస్తోంది.



# ముంబైలో ఉండి..చెన్నై నుంచి ఫుడ్ ఆర్డర్ పెట్టా

## కపుల్ ఫ్రెండ్లీ మరో గీతాంజలి అంటూ ప్రభాస్ కితాబు

నటుడు ప్రభాస్ ఫుడ్ లవర్...ఆయన వెరైటీ ఫుడ్ ఇష్టపడతారు. అందరికీ నా ఫుడ్ గురించి తెలుసుకోవాలని ఉంటుంది. మీకో ఆసక్తికర విషయం చెబుతాను. నేను అప్పుడప్పుడు వేరే రాష్ట్రాల నుంచి ఫుడ్ ఆర్డర్ పెడతాను. ’ఆదిపురుష్’ షూటింగ్ ముంబయిలో జరిగేటప్పుడు చెన్నై నుంచి ఫుడ్ ఆర్డర్ పెట్టా. టీమ్ అందరూ షాక్ అయ్యారు. ఫ్లైట్‌లో ఆర్డర్ తీసుకొచ్చిన వ్యక్తి నా దగ్గరకు వచ్చి మీరు మాములు వాళ్ళు కాదండీ’ అంటూ చేసిన కామెంట్స్‌ను ప్రభాస్ గుర్తుచేసుకున్నారు. ’కపుల్ ఫ్రెండ్లీ’ చూసి ఆ ఫీల్ నుంచి బయటకు రావడానికి చాలా సేపు పట్టిందని అగ్రనటుడు ప్రభాస్ అన్నారు. చివరి 20 నిమిషాలు మరో స్థాయిలో ఉందని ప్రశంసించారు. తాజాగా ఈ మూవీ టీమ్ ప్రభాస్‌ను కలిసింది. ఆ చిత్ర బృందంతో ప్రభాస్ కొన్ని ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. విజయవాడ పునుగులు అంటే తనకు ఇష్టమని చెప్పారు. నేను అభిమానుల కోసం సంవత్సరానికి మూడు, నాలుగు సినిమాల్లో నటిస్తున్నాను. కానీ, ఒక్కటే విడుదలవుతోంది. నాకు ’గీతాంజలి’ అంటే చాలా ఇష్టం. అందరూ నాకు యాక్షన్ చిత్రాలంటే ఇష్టమనుకుంటారు. నాకు అన్ని జానర్‌ల పైనా ఆసక్తి ఉంది. ప్రత్యేకించి మణిరత్నం అభిమానిని అంటూ ’కపుల్ ఫ్రెండ్లీ’ చూసినప్పుడు నాకు ’గీతాంజలి’ చూస్తున్న ఫీల్ కలిగింది. అందుకే నాలుగు సార్లు చూడాలని నిర్ణయించుకున్నానన్నారు. పూరి జగన్నాథ్‌లా ఎవరూ రాయలేరు. ఆయన ’బుజ్జిగాడు’ కథ చెప్పినప్పుడు ఆశ్చర్యపోయాను. ఎలా చేయాలి అని టెన్షన్ వచ్చింది. తర్వాత ఆయన దర్శకత్వంలో ’ఏక్ నిరంజన్’ చేశా. ఆయనలా డైలాగులు రాసేవాళ్లు ప్రపంచంలోనే లేరు. ఆయనది ఒక ప్రత్యేకమైన శైలి. నా సినిమాల్లో కాస్ట్యూమ్స్ కూడా డిఫరెంట్‌గా ఉండేలా చూస్తాను అన్నారు.మీ దృష్టిలో ప్రేమంటే ఏంటి?’ అని హీరోయిన్ మానస వారణాసి అడగ్గా.. పర్సనల్ క్వశ్చన్ కదా అంటూ ప్రభాస్ నవ్వులు పూయించారు. లవ్ అనగానే ప్రస్తుతానికి ’కపుల్ ఫ్రెండ్లీ’ గుర్తొస్తుందన్నారు. ఈ సినిమా చూశాక ప్రేమలో పడాలని ఉందన్నారు. హీరో సంతోశ్ శోభన్ అడిగిన వెంటనే.. అతడికి ఫోన్ నంబరు ఇచ్చారు. ఈ మూవీ బ్యాక్‌డ్రాప్ గురించి ప్రభాస్ మాట్లాడుతూ.. చెన్నైలో తాను గడిపిన రోజులు గుర్తుచేసుకున్నారు. ప్రభాస్‌కు హిట్ ఇచ్చిన ’వర్షం’ డైరెక్టర్ శోభన్ తనయుడే ఈ సంతోశ్.

# యశ్ టాక్సిక్ టీజర్ విడుదల

యశ్ హీరోగా గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం ’టాక్సిక్’. ’ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్‌అప్స్’ అనేది ఉప శీర్షిక. ఇందులో యశ్‌తో పాటు అయిదుగురు హీరోయిన్లు కీలక పాత్రలు పోషిస్తున్నారు. నదియా పాత్రలో కియారా కనిపించనుండగా హ్యూమా ఖురేషీ ఎలిజెబెత్‌గా, నయనతార గంగ పాత్రలో, రెబెకాగా తారా సుతారియా, మెలిసా అనే పాత్రలో రుక్మిణి వసంత్ ఆకట్టుకోనున్నారు. మార్చి 19న ఈ సినిమా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని టీజర్‌ను విడుదల చేశారు. విరోధం పెట్టుకొని బతకలేవు.. పట్టుదల వదిలేయ్ అనే డైలాగులతో మోస్ట్ వైలెంట్‌గా రాయాపాత్రలో యశ్ కనిపించారు.







# డాటర్ ఆఫ్ ప్రసాదరావు ట్రైలర్ విడుదల

రాజీవ్ కనకాల, ఉదయభాను, వసంతిక, శ్రీరామ్ వెంకట్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన చిత్రం ’డాటర్ ఆఫ్ ప్రసాద్ రావు’. త్వరలోనే ఈ మూవీ విడుదల కాబోతోంది. ’రెక్కీ’, ’విరాటపాలెం’ మేకర్స్ నుంచి రాబోతోన్న మరో ఆసక్తికర థ్రిల్లర్ మూవీ ఇది. కృష్ణ పోలూరు దర్శకత్వం వహించారు. ఈ సినిమాని ఫిబ్రవరి 27 నుంచి జీ5లో స్ట్రీమింగ్ చేయనున్నారు. ఈ క్రమంలో ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్‌ను విడుదల చేశారు.

# కామెడీ ట్రాక్‌లో హే బలవంత్..



ప్రేక్షకులను అలరిస్తే చాలు పెద్ద స్టార్ కాస్ట్ లేకపోయినా చిన్న సినిమాలు కూడా థియేటర్లలో రాణిస్తాయి. ఇటీవల ’లిటిల్ హార్ట్స్’, ’రాజు వెడ్స్ రాంబాయి’ విజయాలే దానికి నిదర్శనం. ఆ సినిమాలను విడుదల చేసిన బన్నీ వాస్, వంశీ నందిపాటి మరోసారి కలిసి సుహాస్ నటించిన ’హే బల్‌వంత్’ చిత్రాన్ని తీసుకొచ్చారు. సీక్రెట్ బిజినెస్ కాన్సెప్ట్‌తో చేసిన ప్రమోషన్స్ ఈ సినిమాపై ఆసక్తిని పెంచాయి. కృష్ణ (సుహాస్) చిన్నప్పటి నుంచే తండ్రి బల్‌వంత్ (నరేష్) చేస్తున్న బిజినెస్ చేయాలని నిర్ణయించుకుంటాడు. కానీ ఆ వ్యాపారం ఏమిటో అతనికి తెలియదు. దాన్ని దాచేందుకు బలవంత్ అతడిని బోర్డింగ్ స్కూల్‌లో పెడతాడు. చదువు పూర్తయ్యాక ఇంటికి వచ్చిన కృష్ణ, అనారోగ్యానికి గురైన తండ్రి స్థానంలో బిజినెస్ బాధ్యతలు తీసుకోవడానికి ఆఫీస్‌కు వెళ్తాడు. ఆ వ్యాపారాన్ని కళ్లారా చూసిన అతనికి పెద్ద షాక్ ఎదురవుతుంది. ఇంతకీ ఆ బిజినెస్ ఏమిటి? ఆ వ్యాపారం అతని ప్రేమ, తండ్రితో ఉన్న బంధాలపై ఎలాంటి ప్రభావం చూపిందనేదే కథ.నవ్విస్తూనే మనసులను హత్తుకునే కథ చెప్పాలనే ప్రయత్నం చేశాడు దర్శకుడు గోపి అచ్చర. ఈ ప్రయత్నం చాలా వరకు సక్సెస్ అయ్యింది. ఫస్ట్ హాఫ్‌లో సీక్రెట్ బిజినెస్ కామెడీ బాగా వర్క్ అవుతుంది. కృష్ణ బిజినెస్ ఐడియాలు, లవ్ ట్రాక్ సరదాగా సాగుతాయి. ఇంటర్వెల్‌కు ముందు వచ్చే ప్రకృతి వైద్యం ఎపిసోడ్ మంచి నవ్వులు పంచుతుంది. సుహాస్, సుదర్శన్, వెన్నెల కిశోర్ కలిసి చేసిన కామెడీ ట్రాక్ హైలెట్‌గా నిలుస్తుంది. ఇంటర్వెల్ ట్విస్ట్ కథపై ఆసక్తిని మరింత పెంచుతుంది. సీక్రెట్ బిజినెస్ నేపథ్యంతో సాగిన కథ సెకండ్ హాఫ్‌లో కిడ్నాప్ డ్రామా వైపు మళ్లుతుంది. ÷న్నెల కిశోర్ లవ్ ట్రాక్, అజయ్ ఘోష్ ఇంట్లో జరిగే సన్నివేశాలు వినోదాన్ని అందిస్తాయి. డెడ్ బాడీ చుట్టూ నడిచే ఎపిసోడ్ ఇంకా బెటర్ గా వుండాల్సింది. చివరి ఇరవై నిమిషాల్లో తండ్రి-కొడుకుల భావోద్వేగాన్ని బలంగా చూపించాలనే ప్రయత్నం ఆకట్టుకునేలా ఉంటుంది. సుహాస్ తనకు సూటయ్యే పాత్రలో మరోసారి మెప్పించాడు. కామెడీతో పాటు ఎమోషన్ సీన్స్‌లో కూడా ఆకట్టుకున్నాడు. శివానీ నాగారం మిత్ర పాత్రలో ఉత్సాహంగా కనిపించింది. నరేష్‌కు ఇచ్చిన ఎలివేషన్ సన్నివేశాలు వినోదంగా ఉంటాయి. సుదర్శన్ కామెడీ టైమింగ్ బాగా వర్క్ అయ్యింది. వెన్నెల కిశోర్, హర్ష వర్ధన్, అజయ్ ఘోష్ పాత్రలు కథకు వినోదాన్ని జోడించాయి. వివేక్ సాగర్ సంగీతంలో పాటలు అంతగా గుర్తుండకపోయినా బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కొన్ని సన్నివేశాలకు బలం ఇచ్చింది. సినిమాటోగ్రఫీ డీసెంట్‌గా ఉంది. ఎడిటింగ్ పదునుగానే వుంది. కథకు తగ్గ నిర్మాణ విలువలు కనిపించాయి.

